వైఎస్ఆర్-అన్నమయ్య
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
ఆదివారం 05 ఫిబ్రవరి 2023

# అంబులెన్స్ బోల్తా

**- చికిత్సకు వెళ్తున్న మహిళ మృతి - మరో ఇరువురికి గాయాలు**

కడప క్రైం, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త:

జమ్మలమడుగులో ఓ మహిళకు గుండెల్లో నొప్పి రావడంతో చికిత్స కోసం జమ్మలమడుగు ఆసుపత్రికి తరలించారు. అక్కడి వైద్యుల సూచనల మేరకు అంబులెన్స్‌లో మెరుగైన వైద్యం కోసం కడపకు వెళ్లాలని సూచించారు. ఈ మేరకు ప్రైవేటు అంబులెన్స్‌లో బయలుదేరి కడప ఆలంకాన్‌పల్లెలోని దండు వద్దకు రాగానే అంబులెన్స్ ముందు టైరు పగిలి బోల్తా పడడంతో చికిత్సకు వెళ్తున్న మహిళ మృతి చెందగా ఆమెతో పాటు వచ్చిన బంధువులు గాయాలపాలయ్యారు. తాలూకా ఎస్సై సాహిర్ హుసేన్ వివరాల మేరకు జమ్మలమడుగు మండలం దేవగుడి గ్రామానికి చెందిన మంగళి లక్ష్మీదేవి(58) శనివారం కూలీ పనులకు వెళ్లింది. పనిలో భాగంగా గుండెల్లో నొప్పి రావడంతో జమ్మలమడుగు ఆసుపత్రికి తరలించారు. మెరుగైన వైద్యం కోసం కడపకు తీసుకెళ్లాలని అక్కడి వైద్యులు సూచించడంతో మార్గమధ్యలో వాహనం ప్రమాదానికి గురై ఆమె మృతి చెందినట్లు తెలిపారు. మరో ఇద్దరికి గాయాలు కావడంతో చికిత్స నిమిత్తం వారిని రిమ్స్ తరలించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం రిమ్స్‌కు తరలించి ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

# నిబంధనలకు అనుగుణంగా ఎరువులు విక్రయించాలి

పీలేరు, ఫిబ్రవరి 4

ప్రభాతవార్తః



ప్రభుత్వ నియమ నిబంధనలకు లోబడి ఎరువులు విక్రయించాలని రాయ చోటి ఏడీఏ శ్రీలత అన్నారు. శనివారం పట్టణంలోని పలు ఎరువులు దుకణాలను ఆమె తనిఖీలు నిర్వహించారు. ఎరువుల దుకాణంలో పురుగు మందులు, రికార్డులను పరిశీలించి తూకాలు కూడా తప్పనిసరిగా ఖచ్చితంగా ఉండాలని పలు సూచనలు సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఓ రమా దేవి, వ్యవ సాయ విస్తరణ అధికారి నజీర్ పాల్గొన్నారు.

# మహా శివరాత్రి ఉత్సవాలు పకడ్బందీగా నిర్వహించాలి

**- కలెక్టర్ విజయరామరాజు**

బ్రహ్మంగారి మఠం, ఫిబ్రవరి 04

ప్రభాతవార్త :



బ్రహ్మంగారి కళ్యాణం పోస్టర్ విడుదల చేస్తున్న కలెక్టర్, ఎండోమెంట్ అసిస్టెంట్ కమీషనర్.

ఈ నెల 18వ తారీఖున జరగబోవు మహా శివరాత్రి ఉత్సవాలలో వివిధ ప్రాంతాల నుండి తరలివచ్చే భక్తులకు ఎటువంటి ఇబ ్బందులు కల గకుండా సంబంధిత అన్ని శాఖల అధికారులు సమన్వయంతో ముంద స్తుగా పటిష్ఠమైన ఏర్పాట్లు చేసి మహా శివరాత్రి ఉత్సవాలను పక డ్బందీగా నిర్వహించాలని జిల్లా కల ెక్టర్ విజయరామరాజు సూచించారు. శనివారం వీడియో కాన్ఫరెన్స్ ద్వా రా మహా శివరాత్రి పర్వదిన మహో త్సవాల ఏర్పాట్లను పటిష్టంగా నిర్వ హించి ఉత్సవాలను విజయవంతం చేయాలని వారు తెలియజేశారు. ఈ సమావేశానికి జాయింట్ కలెక్టర్ సాయి కాంత్ వర్మ, మున్సిపల్ కమీషనర్ జి.ఎస్.ఎస్.ప్రవీణ్ చంద్, డిఎఫ్‌వో సందీప్ రెడ్డి, ట్రైనీ కలెక్టర్ రాహుల్ మీనా, డిఆర్‌వో గంగాధర్ గౌడ్, ఎండోమెంట్ అసిస్టెంట్ కమీషనర్ శంకర్ బాలాజీతో కలిసి ఉత్సవాల ఏర్పాట్ల పై దిశా నిర్దేశం చేశారు. జగద్గురు శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి దేవస్థానంలో బ్రహ్మంగారి కళ్యాణ మహోత్సవ కార్యక్రమాలు ఉన్నందున అధిక సంఖ్యలో భకు ్తలు తరలివచ్చే అవకాశాలు ఉన్నాయని, భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగ కుండా దేవస్థానం పరిధిలో చలువ పందిర్లు, మంచినీటి వసతి, ప్రత్యేక క్యూ లైన్లు, ఎవరికి అసౌకర్యం కలగకుండా విద్యుత్ దీపాలు ఎక్కువ ఎత్తులో ఏర్పాటు చేయాలని, అక్కడక్కడా సూచిక బోర్డులు ఏర్పాటు చేసి బ్రహ్మంగారి కళ్యాణ మహోత్సవం వైభవంగా నిర్వహించాలని

# అభివృద్ధి, సాధికారితకు ఆయువుపట్టు.. స్వయం సహాయక సంఘాలు

**ఆర్డీఏ, మెప్మా అధికారుల ఫీల్డు సమీక్షా సమావేశంలో కలెక్టర్ విజయ్ రామరాజు**

కడప, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త :



జిల్లాలో పేదరిక నిర్మూలన, అభివృద్ధి, సాధికారితకు స్వయం సహాయక సంఘాలు ఆయువుపట్టు అని డీఆర్డీఏ, మెప్మా ఆధ్వర్యంలో జరుగుతున్న వివిధ రకాల అభివృద్ధి పనులను నిర్దేశిత లక్ష్యం మేరకు పూర్తి చేయాలని. కలెక్టర్ విజయ్ రామరాజు సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ విసి హాలులో డీఆర్డీఏ, మెప్మా పరిధిలో జిల్లాలోని గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో జరుగుతున్న వివిధ రకాల పనుల పురోగతిపై.. డీఆర్డీఏ, మెప్మా పీడిలు ఆనంద్ నాయక్, రామ్మోహన్ రెడ్డిలతో కలిసి కలెక్టర్ విజయరామ రాజు క్షేత్ర స్థాయి అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ విజయ్ రామరాజు మాట్లాడుతూ ముఖ్యంగా జిల్లాలో జరుగుతున్న పనులను లక్ష్యం మేరకు పూర్తి చేయాలన్నారు. జిల్లాలో మహిళా స్వయం సహాయక సంఘాలతో పాటు వికలాంగులు, వృద్ధాప్య, ఎఫ్.పి.ఓ., రాగ్ పికర్స్, చిరు వ్యాపారుల గ్రూపులను ఏర్పాటు చేసి వారి జీవన ప్రమాణాలను, ఆర్థిక స్థితిని మెరుగు పరచాలన్నారు. సమాజిక భద్రతలో భాగంగా వృద్ధాప్య మహిళా సంఘాలను ఏర్పాటు చేసి.. ఆయా సంఘాల పటిష్టతకు కృషి చేయాలన్నారు. మెప్మా పరిధిలో పట్టణ ప్రాంతాల్లోనే కాకుండా.. డీఆర్డీఏ పరిధిలో మండలాల్లో కూడా చిరు వ్యాపారులకు (స్ట్రీట్ వెండర్లు) కూడా.. స్వయం సహాయక సంఘాలను ఏర్పాటు చేసి పీఎం స్వనిధి, జగనన్న తోడు పథకాలతో పాటు వ్యాపారాభివృద్ధి కోసం గ్రూపుల వారీగా రుణ సదుపాయం కల్పించాలన్నారు. అంతేకాకుండా సభ్యులందరికీ పెన్షన్లు, ఆరోగ్యశ్రీ కార్డులు, నివాస గృహాలు అందుతున్నాయా లేదా అనే అంశాలను అడిగి తెలుసుకున్నారు. స్వయం సహాయక సంఘాల ద్వారా.. ప్రాథమిక సెక్టారులోని వ్యవసాయం, ఇండస్ట్రియల్, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లను ఏర్పాటు చేసేందుకు ప్రోత్సహించాలన్నారు. రాగ్ పికర్స్ (పాత దుస్తులు, చిత్తు కాగితాలు ఏరుకునే వారు) కు కూడా ఉపాధి అవకాశాలపై అవగాహన కల్పించి గ్రూపులను ఏర్పాటు చేసి.. బ్యాంకుల నుండి ఋణ సహాయం అందించి వారి ఆర్థికాభివృద్ధికి తోడ్పడలన్నారు. మెప్మా పరిధిలో.. మండల వారీగా నిర్వహణ సంతృప్తిగా ఉన్న ఆశ్రమాల జాబితాను కూడా సిద్ధం చేయాలన్నారు. గ్రామీణ పట్టణ ప్రాంతాల్లో విధిగా నిర్వహించే స్వయం సహాయక సంఘాల సమావేశాలు వివరాల ఆన్ లైన్ రిపోర్టును ప్రతి నెలా 10వ తేదీకి అందజేయాలన్నారు. డీఆర్డీఏ, మెప్మా సిబ్బంది ప్రతి ఒక్కరూ గ్రూప్ ఫార్మేషన్, ఫైనాన్సింగ్, గ్రౌండింగ్, బుక్ కీపింగ్ మొదలైన ప్రక్రియలను క్రమం తప్పకుండా పర్యవేక్షించాలన్నారు. అంతేకాకుండా మండలాల్లో సచివాలయాల వారీగా ఎన్ని స్వయం సహాయక సంఘాలు వున్నాయనే వివరాలను అందజేయాలన్నారు. స్వయం సహాయక సంఘాలను భాగస్వామ్యం చేస్తూ జిల్లాలో చేపడుతున్న అభివృద్ధి పనులకు సంబంధించి ఎలాంటి పెండింగ్ లేకుండా సంపూర్తి చేయాలన్నారు. ముఖ్యంగా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పేదలందరికీ ఇళ్లు హౌసింగ్ ప్రక్రియలో లబ్ధిదారులకు గృహ నిర్మాణం కోసం బ్యాంకుల నుండి రుణాలు అందించడం వంటి కార్యక్రమాల్ని చేపట్టాలన్నారు. ఈ సమీక్షా సమావేశంలో డీఆర్డీఏ, మెప్మా ఏ.పి.డి.లు, డిపిఎంలు, సెర్ప్ సిబ్బంది పాల్గొన్నారు.

# మెసేజ్‌లతో...బురడీ...!

**- రుణం, జాబ్, గిఫ్ట్ అంటూ ఎస్ఎంఎస్‌లు**

**- వివరాలు పొందుపరచాలంటూ లింక్‌లు**

**-అమాయకులను ముంచుతున్న కేటుగాళ్ళు**

**-నమ్మి మోసపోరాదంటూ పోలీసులు**

పీలేరు, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త :



అత్యాధునిక టెక్నాలజీ అందుబాటులోకి వచ్చిన తరువాత ప్రతి పని షాట్‌కట్‌లో చేసుకోవడం అలవాటైంది. ముఖ్యంగా స్మార్ట్‌ఫోన్ చేతిలోకి వచ్చి అపరిమిత ఇంటర్‌నెట్ సేవలు వినియోగంలోకి రావడంతో ప్రపంచమే ఒక కుగ్రామంగా మారిపోయింది. అన్నింటికీ ఆన్‌లైన్ సేవలనపైనే ఆధారపడుతున్నారు. అనేక రకాల సేవల గురించి ఎస్ఎంఎస్‌ల రూపంలో తెలుసుకుంటూ అందుకు అనుగుణంగా ఆన్‌లైన్ సేవలను వినియోగించుకుంటున్నారు. ఈ క్రమంలో ఇంటినుంచే లావాదేవీలు, బిల్లులు చెల్లిస్తున్నారు. ఆన్‌లైన్ షాపింగ్ చేసినా, ఏ వస్తువు కొనుగోలు చేసినా అందుకు సంబంధించి మెసేజ్‌లు వస్తుంటాయి. రియల్‌ఎస్టేట్ వ్యాపారం మొదలుకొని వైద్యసేవల వరకు సెల్‌ఫోన్ రీచార్జ్ నుండి డేటా యూజింగ్ వరకు ప్రతి విషయాన్ని కంపెనీలు ఎస్ఎంఎస్‌ల రూపంలోనే ప్రచారం చేస్తుంటాయి. బిల్లులు సకాలంలో ఆన్‌లైన్‌లో చెల్లించడానికి ఎస్ఎంఎస్ సేవలు వినియోగించుకుంటున్నారు. ఏ సమయంలో ఏ బిల్లు చెల్లించాలి, ఎప్పటి లోగా చెల్లించాలి అనే ఫోన్‌కు మెసేజ్ ద్వారా వస్తుంటాయి. అది చూసిన వెంటనే మనలో చాలా మంది బిల్లులు చెల్లిస్తుంటారు. అయితే ఇలాంటి పరిస్థితులను ఆసరా చేసుకుంటున్న సైబర్ నేరగాళ్ళు అమాయకులపై తమ పంజా విసురుతున్నారు. ఇటీవల పట్టణంలో కొందరి సెల్ ఫోన్‌లకు మీము బ్యాంకు అధికారులము మీ ఏటిఎం కార్డు కాలం చెల్లింది. అందులోని వెనుకవైపున ఉన్న నెంబర్ల తెలపాలని మేసెజ్ లేదా ఫోన్ ద్వారా తెలుపుతారు. మరి కొందరు ఇన్‌కంటాక్స్ చెల్లించలేదని, మరో కరెంటు బిల్లు కట్టలేదని దీనిని వెంటనే చెల్లించాలని లేదంటే అదనంగా చార్జీలు రూపంలో చెల్లించాల్సి ఉంటుందని ఎస్ఎంఎస్‌లో ఉంటుంది. దాంతోపాటు బిల్లు చెల్లించడానికి ఉపయోగించాలంటూ ఓ లింక్ వస్తుంది. సదరు వ్యక్తి లింక్ ఓపెన్ చేస్తే అందులో పేరు, ఆన్‌లైన్ బ్యాంకింగ్, వివరాలు ఎన్‌రోల్డ్ నమోదుచేయాలని ఉంటుంది. ముందు వెనుక ఆలోచించకుండా నమోదు చేయగానే లింక్‌లో పూర్తి చేసిన వివరాల్నీ సైబర్ నేరగాళ్ళకు వెళ్ళిపోతుంది. మరుక్షణమే వారి ఖాతా లోనుంచి డబ్బుమాయం అవుతుంది. వెంటనే మెసేజ్ డబ్బు విత్‌డ్రాలు అయినట్లువస్తుంది. దీనిని చూసి ఆశ్చర్యపోవాల్సిందే తప్పా చేసేది ఏమీ ఉండదు. ఇలా ప్రతి ఫేక్ కంపెనీలనుంచి మెసేజ్‌లు రావడం అమాయకులైన ప్రజలు డబ్బులు తమ బ్యాంకు ఖాతాల్లో నుంచి డబ్బులు పోగొట్టుకొని పోలీసులకు సైతం ఫిర్యాదులు చేసిన ఘటనలు అనేకం ఉన్నాయి. ఇలాంటి మేసేజ్‌లు, వాట్సప్‌లపై జర భద్రంగా ఉండాలని, ఎవరు కాని వారి వ్యక్తిగత ఖాతాల నెంబర్లను తెలపరాదని పోలీసులు హెచ్చరిస్తున్నారు.

# విద్యుత్ చౌర్యం అరికట్టండి



మైదుకూరు ఫిబ్రవరి 4, ప్రభాతవార్త

దాడులు నిర్వహించైనా విద్యుత్ చౌర్యాన్ని అరికట్టాలని దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ డైరెక్టర్ టెక్నికల్ ఎన్ వి ఎస్ సుబ్బరాజు అన్నారు. శనివారం మైదుకూరు డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యుత్ చౌర్యం పై దృష్టి సాదించాలని, దాడులు నిర్వహించైనా విద్యుత్ చౌర్యాన్ని అరికట్టాలని అధికారులను ఆదేశించారు. జగనన్న కాలనీల్లో పూర్తయిన ఇళ్లకు విద్యుత్ మీటర్లు బిగించి విద్యుత్ సరఫరా చేయాలని తెలిపారు. రైతులకు కొత్త వ్యవసాయ విద్యుత్ సర్వీసులు విడుదల చేయుటంలో జాప్యం లేకుండా వెంటనే విడుదల చేయాలని ఆదేశించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు రైతులకి పగటిపూట 9 గంటల ఉచిత విద్యుత్ సరఫరాలో ఎటువంటి జాప్యం లేకుండా చూసుకోవాలని ఆదేశించారు. సంస్థపై వినియోగదారుల సంతృప్తికర స్థాయిని పెంచే విధంగా ప్రతి ఉద్యోగి పనిచేయాలని కోరారు. అనంతరం యన్ వి యస్ సుబ్బరాజు మైదుకూరు 33/11 కెవి సబ్ స్టేషన్ ను తనిఖీ చేశారు. ఈ సమావేశంలో మైదుకూరు డివిజన్ డిఇఇ రామిరెడ్డి,ఏడిఈ శ్రీనివాసులరెడ్డి, ఏఇలు, అకౌంట్స్ విభాగం సిబ్బంది పాల్గొన్నారు.

# చిరుత మృతి

పుల్లంపేట, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త



పుల్లంపేట మండలం అనంత సముద్రం చెరువు పైభాగాన వంకలో లీప్యాడ్ రకానికి చెందిన చిరుత మృతి చెందిన మృతిచెందినట్లు పుల్లంపేటకు చెందిన పశువైద్యాధికారి సురేష్ విలేకరులకు తెలిపారు. మూడు రోజుల క్రితం చెరువు పైభాగాన అడవిలో మంటలు వ్యాపించడంతో ఆ మంటల్లో పడి చని పోయినట్లు ఆయన తెలిపారు. శరీరంపైన బొబ్బలు ఉన్నట్లు ఆయన పేర్కొ న్నారు. ఈ చిరుతను పోస్టుమార్టం నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్య క్రమంలో మరో జూపార్కు డాక్టర్ తోషిబాసింగ్, సబ్‌డిఎఫ్ఒ అనురాగ్ మీనా, డిప్యూటీ కన్జర్వేటర్ ఆఫ్ సోషల్ ఫారెస్ట్ అధికారిని నాగమల్లేశ్వరి, ఎఫ్ఆర్ఒ నారాయణ తదితరులు పాల్గొన్నట్లు తెలిపారు.

# ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం : ఎమ్మెల్యే

చాపాడు ఫిబ్రవరి4, ప్రభాతవార్త



ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయంగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం పని చేస్తుందని మైదుకూరు ఎమ్మెల్యే రఘురామిరెడ్డి పేర్కొన్నారు. మండల పరిధిలోని అన్నవరం గ్రామం యందు శనివారం నూతన సచివాలయంతో పాటు రైతు భరోసా కేంద్రాన్ని ప్రారంభోత్సవం చేశారు. అనంతరం ఇంటింటికి గడపగడప కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభివృద్ధి సంక్షేమానికి పెద్దపీట వేస్తుందన్నారు. 2014 నుండి 19 వరకు అధి కారంలో ఉన్న తెలుగుదేశం పార్టీ ప్రభుత్వంప్రజలకుఏమి చేసిందో చెప్పా లన్నారు. వైకాపా ప్రభుత్వం పాలనలో ఎన్నికలలో ఇచ్చిన మేనిఫెస్టో లో 100% అమలు పరుస్తుందన్నారు. అభివృద్ధి సంక్షేమం ఎలా ఉందో ప్రజాభిప్రాయ సేకరణ ద్వారా తెలుస్తుందన్నారు. కుల మత పార్టీలకతీతంగా అర్హత ప్రామాణికంగా అన్ని వర్గాలకు సంక్షేమ పథకాలు అందుతున్నాయి అన్నారు. 2019 ఎన్నికలలో నారా లోకేష్ ముఖ్యమంత్రి కొడుకుగా, మంత్రిగా పనిచేసి మంగళగిరిలో పోటీ చేసి సిగ్గుచేటు అన్నారు. రాబోయే ఎన్నికలలో చంద్రబాబునాయుడు. ఓటమి భయం తో బిజెపి. జనసేన. కమ్యూనిస్టు పార్టీలతో పొత్తు పెట్టుకుంటున్నారన్నారు. కార్యక్రమంల రాష్ట్ర వ్యవసాయ సలహా చైర్మన్. ఇరగమ్ రెడ్డి తిరుపాల్రెడ్డి. మండల అధ్యక్షులు టి లక్ష్మయ్య. వైకాపా మండల కన్వీనర్ రాజ శేఖర్ రెడ్డి. ఈ ఓ పి ఆర్ డి.రాధాకృష్ణ వేణి. జడ్పిటిసి భర్త శాంతరాజు. పల్లవోలు రామ్మోహన్ రెడ్డి. మడూరు వినయ్ కుమార్ రెడ్డి. సర్పంచులు. మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

# హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించండి.. ప్రాణాలు కాపాడుకోండి..

**- జిల్లా వ్యాప్తంగా స్పెషల్ డ్రైవ్ ప్రారంభం**

**- హెల్మెట్ లేని కేసులు 269, సీట్ బెల్ట్ ధరించని వారిపై 36 కేసులు**

**- ల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్**

కడప క్రైం, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త:



హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించి ప్రాణాలు కాపాడుకోవాలని జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్ పేర్కొన్నారు. హెల్మెట్, సీటు బెల్టు ధరించడం వల్ల విలువైన ప్రాణాలను సురక్షితంగా ఉంచుకోవచ్చున్నారు. జిల్లా వ్యాప్తంగా స్పెషల్ డ్రైవ్ చేపట్టామని ఎస్పీ తెలిపారు. శనివారం పోలీసులు చేపట్టిన స్పెషల్ డ్రైవ్‌పై పత్రికా ప్రకటన విడుదల చేశారు. గ్రామాల సందర్శన సమయంలో నిర్వహించే గ్రామ సభల్లో ఫ్యాక్షన్, మట్కా, సైబర్ నేరాలు తదితర అంశాలతో పాటు రోడ్డు భద్రతపై ప్రజలను చైతన్యం చేస్తున్నట్లు జిల్లా ఎస్పీ తెలిపారు. రోడ్డు భద్రతను దృష్టిలో ఉంచుకొని జిల్లాలో పక్కాగా ప్రణాళికలు రూపొందించి అమలు చేస్తున్నామన్నారు. ద్విచక్ర వాహన చోదకులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి. కార్లు, జీపులు నడిపే వారు సీటు బెల్టు తప్పనిసరిగా ధరించాలని తెలిపారు. వేగ నియంత్రణ, మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపై చర్యలు, మొబైల్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నామన్నారు. ఓవర్ లోడింగ్‌తో వెళ్లే ఆటోలపై కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నారు. రోడ్డు భద్రతపై స్టిక్కర్లు, పోస్టర్లు ముద్రించి పట్టణాలతో పాటు గ్రామాల్లో అతికిస్తూ ప్రజల్లో అవగాహన కల్పిస్తున్నామన్నారు. ప్రతి ఒక్కరూ రోడ్డు నిబంధనలను, ట్రాఫిక్ నిబంధనలు పాటించి ప్రమాదం జరగకుండా చూడాలన్నారు. జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీసు స్టేషన్ పరిధిలో రహదారి భద్రతా వారోత్సవాల నేపథ్యంలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. రోడ్డు ప్రమాదాల నియంత్రణకు అందరూ తమ వంతు సామాజిక బాధ్యతగా భావించి కృషి చేయాలని ఎస్పీ విజ్ఞప్తి చేశారు. జిల్లాలో పోలీసులు చేపట్టిన స్పెషల్ డ్రైవ్‌లో భాగంగా నిబంధనలు ఉల్లంఘించి వాహనాలు నడిపిన వారిపై మొత్తం కేసులు 305 నమోదు చేశారు. ఇందులో ప్రధానంగా హెల్మెట్ ధరించకుండా ద్విచక్ర వాహనాలు నడిపిన చోదకులపై 269 కేసులు, సీటు బెల్టు ధరించకుండా వెళ్తున్న కార్లు, జీపులు, ఇతర వాహనాల చోదకులు 36 కేసులు నమోదు చేసినట్లు ఎస్పీ అన్బురాజన్ తెలిపారు.

# కడప నగరాన్ని గ్రీన్ సిటీగా తీర్చిదిద్దుతాం

**ఉపముఖ్యమంత్రి అంజాద్ బాషా, మేయర్ సురేష్ బాబు**

కడప, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త :



రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వంలోనే అభివృద్ధి జరుగుతోందని, కడప నగరంలో రోడ్డు విస్తరణకు సహకరించిన స్థల యజమానులకు ధన్యవాదాల తెలిపిన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఎస్.బి. అంజాద్ బాషా, నగర మేయర్ కె. సురేష్ బాబులు. శనివారం స్థానిక మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో నగరంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సర్కిల్ నుండి వై. జంక్షన్ మధ్య 80'.0" అడుగుల మాస్టర్ ప్లాన్ రోడ్డు విస్తరణకు అంగీకరించి ప్రభుత్వ ఉత్తర్వు నెం.223 ఎం. ఏ. అండ్ యు. డి. తేదీ 9-7-2018 ప్రకారం టి.డి.ఆర్. (ట్రాన్స్ రబుల్ డెవలప్మెంట్ రైట్స్) బాండు పత్రాలను తీసుకొనుటకు సహకరించిన భవన యజమానులకు ఉపముఖ్యమంత్రి ఎస్. బి. అంజాద్ బాషా, నగర మేయర్ కె. సురేష్‌బాబు ల చేతులమీదుగా ఆత్మీయ సన్మాన కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో ఉపముఖ్యమంత్రి ఎస్.బి. అంజాద్ బాషా, నగర మేయర్ కె. సురేష్ బాబులతోపాటు డిప్యూటీ మేయర్లు నిత్యానందరెడ్డి, ముంతాజ్ బేగం, నగర మున్సిపల్ కమిషనర్ సూర్య సాయి ప్రవీణ్ చంద్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఎస్ బి అంజద్ భాష మాట్లాడుతూ తొలుత కడప నగర అభివృద్ధిలో భాగంగా కడప నగరంలో రోడ్డు విస్తరణ చేపట్టడం జరిగిందో అందుకు సహకరించిన స్థల యజమానులకు పేరుపేరునా ధన్యవాదాలు తెలుపుతున్నానన్నారు. కడప నగరంలో బయటకు వెళ్లి షాపింగ్ చేయాలన్న ట్రాఫిక్ వల్ల చేయలేని పరిస్థితి ఉన్నదని, పార్కింగ్ స్థలం లేదని అన్నారు. ఈ పరిస్థితుల నుండి మనమందరం అధికమించాలంటే రోడ్డు విస్తరణ తప్ప వేరే మార్గం లేదని చెప్పారు. అందరి సహకారంతో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం వచ్చినప్పటినుండి కడప నగరాన్ని అభివృద్ధి చేయాలని అందుకు కొన్ని రోడ్లను విస్తరణ చేయాలని, కడప నగరంలోని 16 రోడ్లను విస్తరణ చేసేందుకు నిర్ణయించడం జరిగిందని చెప్పారు.16 రోడ్లలో ప్రస్తుతం రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఏడు (7) రోడ్లకు మంజూరు ఇవ్వడం జరిగిందని, 7 రోడ్లకు గాను రెండు (2) రోడ్లు పూర్తి చేసుకోవడం జరిగిందని, మహావీర్ సర్కిల్ నుండి రిమ్స్ రోడ్డు వరకు, మహావీర్ సర్కిల్ నుండి రైల్వే స్టేషన్ రోడ్డు విస్తరణ చేయడం జరిగిందని అన్నారు. తరువాత విస్తరణకు వచ్చిన రోడ్లలో (4) నాలుగు రోడ్లని అంబేద్కర్ సర్కిల్ నుండి వై జంక్షన్ వరకు, కృష్ణా సర్కిల్ నుండి దేవుని కడప రోడ్డు, మాసాపేట సర్కిల్ నుండి బైపాస్ రోడ్డుకు, అన్నమయ్య సర్కిల్ నుండి గోకుల్ లాడ్జి వరకు ఈ నాలుగు రోడ్లకు సంబంధించి రాష్ట్ర ముఖ్యమంత్రి రూ. 305 కోట్ల మంజూరు చేయడం జరిగిందని చెప్పారు. నగర మేయర్ కె సురేష్ బాబు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలోనే అభివృద్ధి సాధ్యమన్నారు. గతంలో తాను అనేక పదవుల్లో ఉన్నప్పటికీ గత ప్రభుత్వంలో ఏమి చేయలేక పోవడం జరిగిందని, ఎన్నో సందర్భాల్లో బాధపడడం జరిగిందని చెప్పారు. ప్రస్తుతం రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో కడప నగర సుందరీకరణకు అనేక పనులకు అనుమతించడం జరిగిందని అన్నారు. తదనంతరం రోడ్డు విస్తరణ పనులకు అవసరమైన జెసిబి, శుభ్రపరిచే ట్రక్కును ఉపముఖ్యమంత్రి ఎస్.బి. అంజాద్ బాషా, నగర మేయర్ కే.సురేష్ బాబు, డిప్యూటీ మేయర్లు నిత్యానంద రెడ్డి, ముంతాజ్ బేగం, మున్సిపల్ కమిషనర్ సూర్య సాయి ప్రవీణ్ చంద్‌ల చేతులమీదుగా పూజ చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు షేక్ మహమ్మద్ షఫీ, బాలస్వామి రెడ్డి, బండి ప్రసాద్, అజ్మతుల్లా ఖాన్, రామలక్ష్మణ రెడ్డి, జమాల్ వల్లి, సుబ్బరాయుడు, సుబ్బారెడ్డి, ఎల్లారెడ్డి, సుదర్శన్ రెడ్డి, శివకోటిరెడ్డి, జహీర్, అరిఫ్,డిష్ జిలానీ,షఫీ,అజ్మతుల్ల, చాక్లెట్ గౌస్,అలి అక్బర్, కమాల్ భాషా,రాజశేఖర్ రెడ్డి, హరూన్ బాబు, కార్పొరేషన్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పాడి రైతులకు విరివిగా రుణాలు ఇప్పించాలి

**-పాడి రైతులు ప్రభుత్వ ప్రోత్సాహకాలు సద్వినియోగం చేసుకోవాలి**

**-జిల్లా కలెక్టర్ గిరీషా పిఎస్**




రాయచోటి.ఫిబ్రవరి04 ప్రభాతవార్త

అన్నమయ్య జిల్లాలో అమూల్‌కు పాల సేకరణ 70 శాతం పక్కాగా జరగాలని కలెక్టర్ గిరీషా పిఎస్ సంబందిత అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్‌లోని స్పందన హాల్లో తహశీల్దార్‌లు, ఎంపిడివోలు, జగనన్న పాల వెల్లువ ఆర్ఐసిలు, మెంటర్స్‌తో జగనన్న పాలవెల్లువ కార్యక్రమం, అమూల్‌కు పాలసేకరణపై జాయింట్ కలెక్టర్ తమీమ్ అన్సారియాతో కలిసి కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అన్నమయ్య జిల్లాలో 12871 మంది రిజిస్టర్ అయిన పాడి రైతులు ఉన్నారన్నారు. వీరిలో 70 శాతం పాడిరైతులు జగనన్న పాలవెల్లువ అమూల్ కేంద్రాలకు పాలు పోసే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. ఇందుకు సంబందించి ప్రభుత్వ ప్రోత్సాహకాలు గురించి పాడి రైతులకు పూర్తి అవగాహన కల్పించాలన్నారు. పాల సేకరణ కొరకు అధికారులు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు, డ్వాక్రా మహిళలు, ప్రజా ప్రతినిధులు సహకారంతో జగనన్న పాలవెల్లువ ప్రాముఖ్యతను పాడి రైతులకు తెలియజేసి అమూల్‌కు పాలు పోసే విధంగా వారిని ప్రోత్సహించాలన్నారు. జిల్లాలోని ప్రతి పాడి రైతుకు డిసిసి బ్యాంక్ ద్వారా 30 నుంచి 50వేల రూపాయల వరకు రుణాలు ఇప్పించే ఏర్పాటు చేయాలన్నారు. 30వేల రుణం తీసుకుని తిరిగి సక్రమంగా చెల్లించిన వారికి గేదెలు కొనుగోలు చేసేందుకు తక్కువ వడ్డీతో 1.60 లక్షల రూపాయల రుణం ఇవ్వడం జరుగుతుందని పాడి రైతుకు తెలియజేయాలన్నారు. ప్రస్తుతం అమూల్‌కు పాలుపోసే వారికి ఒక లీటర్‌కు 35 నుంచి 40 రూపాయల వరకు డబ్బులు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఫిబ్రవరి 11వ తేదీ నుంచి పాల ధర పెంచడం జరుగుతుందని పాడిరైతులకు తెలపాలన్నారు. అమూల్‌కు పాల సేకరణ విరివిగా జరిగేందుకు తహశీల్దార్‌లు, ఎంపిడివోలు, స్థానిక పశువైద్యాధికారి సమన్వయంతో అమూల్‌కు పాలు పోయడం వల్ల పొందే లబ్ది వివరాలు పాడి రైతులకు కులంకుశంగా వివరించాలన్నారు. ప్రతి పాల సేకరణ కేంద్రంలో ఒక నోడల్ అధికారిని నియమించి గ్రామ వాలంటీర్ సహకారంతో ఎక్కువ మంది పాడిరైతులు అమూల్‌కు పాలు పోసే దిశగా చర్యలు చేపట్టాలని అధికా రులకు తెలిపారు. జగనన్న పాల వెల్లువ కార్యక్రమానికి సంబందించి అమూల్‌కు పాలసేకరణను సంబందిత అధికారులు సీరియస్‌గా తీసుకుని జిల్లాలో 70 శాతం పైచిలుకు పాల సేకరణ లక్ష్యంగా ముందుకు వెళ్లాలన్నారు. ఈ కార్యక్రమంలో రాయచోటి ఆర్డివో రంగస్వామి, పశుసంవర్ధక శాఖ జెడి గుణశేఖర్ పిళ్లై, కడప జిల్లా పరిషత్ డిప్యూటి సీఈవో రమణారెడ్డి, డిఆర్‌వో డిప పిడి సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# గల్ఫ్ దేశాలకు వెళ్లి అక్కడ ఇబ్బందులు పడుతున్న వారిపట్ల భాద్యతగా వ్యవహరించాలి

**-ట్రావెల్ ఏజెంట్‌లకు అవగాహన కార్యమ్రకం**

**-అన్నమయ్య జిల్లా ఎస్‌పి హర్షవర్ధన్‌రాజు**



రాయచోటి.ఫిబ్రవరి04 ప్రభాతవార్త

శనివారం జిల్లా పోలీస్ కార్యాలయంలో విదేశాల్లో ఉపాధి, ఉద్యోగావకాశాలు పేరిట పలువురు మోసాలకు పాల్పడుతున్న నేపథ్యంలో జిల్లాలోని సుమారు 120 మందికి పైగా ట్రావెల్ ఏజెంట్లతో అవగాహన కార్యక్రమాన్ని అన్నమయ్య జిల్లా ఎస్పీ హర్షవర్ధన్‌రాజు ఏర్పాటు చేయడమైనది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ మద్యతరగతి కుటుంబాలకు చెందిన వారు ఉపాధి కోసం విదేశాలకు వెళ్లాలనే ఉద్దేశ్యంతో ట్రావెల్ ఏజెంట్లయిన మిమ్మల్ని ఆశ్రయించినప్పుడు విదేశాలకు వెళ్లడానికి కావాల్సిన వివరాలు మరియు అక్కడకు వెళ్లిన తర్వాత చేయవలసిన పనులు గురించి అవగాహన కల్పించాలన్నారు. గల్ఫ్ దేశాలకు వెళ్లి వారికి ఎలాంటి ఇబ్బందులు కగకుండా వారిని సురక్షితంగా పంపాలని, ఇబ్బందులు జరగకుండా తీసుకోవాల్సిన బాధ్యత ఏజెంట్లకు ఉందని తెలియజేశారు. గల్ఫ్ దేశాలలో ఇబ్బందులు పడుతున్న వారిపట్ల మానవతా హృదయంతో స్పందించాలని ఎస్పీ సూచించారు. ఈ సమావేశానికి గల్ఫ్ దేశాలకు వెళ్లి ఇబ్బందులకు లోనయిన బాధితులు కూడా హాజరై వారు గల్ఫ్ దేశాలలో పడ్డ ఇబ్బందులను వివరించడం జరిగింది. ఏజెంట్లు ఎవరైన డబ్బులకు ఆశపడి అక్రమ మార్గాల ద్వారా నకిలీ వీసాలతో విదేశాలకు పంపినా, వెళ్లిన వారికి సరైన ఉపాధి కల్పించకుండా మోసం చేసినా అట్టి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీతో పాటు స్పెషల్ బ్రాంచ్ డిఎస్‌పి శ్రీనివాసరావ్, మరియు పోలీస్‌సిబ్బంది పాల్గొన్నారు.

వార్త



## శ్రీలక్ష్మి జనార్ధనస్వామికి పూలంగిసేవ కళ్యాణోత్సవం

రామసముద్రం, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త:

మండల కేంద్రంలోని శ్రీలక్ష్మి జనార్ధనస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా 8వ రోజు శనివారం పూలంగిసేవ కళ్యా ణో త్సవం జరిగింది. ఈ కళ్యాణోత్సవం లో భాగంగా స్వామికి ప్రత్యేక అభిషే కాలు, అర్చనలు, విశేషాలంకరణలు కళ్యాణోత్సవం నిర్వహించి భక్తులకు దర్శనం కల్పించారు. స్వామిదర్శనార్థం వచ్చిన భక్తులకు ఆలయ పూజారులు తీర్థ ప్రసాదాలు అందజేసి స్వామి కృపను కల్పించారు. కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు పార్థసారధి బటర్, కులశేర్ బటర్, భక్తులు పాల్గొన్నారు.

## 6న మండల సర్వసభ్య సమావేశం

రామసముద్రం, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త :

మండల సర్వసభ్య సమావేశం సోమవారం ఉదయం 10గంటలకు స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో జరగనున్నట్లు ఎంపిడిఓ శనివారం తెలిపారు. సమావేశానికి ఎంపిపి, జడ్పిటిసితో పాటు ఎంపిటిసి సభ్యులు, సర్పంచ్, మండల, గ్రామస్థాయి అధికారులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## కెరీర్ గైడెన్స్‌పై విద్యార్థులకు అవగాహన

మదనపల్లెక్రైం, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త:

ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలోని విద్యార్థులకు కెరీర్ గైడెన్స్ సెల్ ఆధ్వర్యంలో అవగాహన కల్పిస్తు కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమానికి డాక్టర్ మేజేరి మల్లికార్జున, అష్టవకాశనంలో గిన్నీస్ రికార్డు వక్తగా వచ్చేసినారు. ఆర్‌జెడి డాక్టర్ బాబు అతిధిగా పాల్గొన్నారు. విద్యార్థులు లక్ష్యాలను ఎలా ఏర్పరచుకోవాలి, లక్ష్యసాధనకు సోపానాలు, డిగ్రీ తరువాత వివిధ పోటీ పరీక్షలు, ఉద్యోగ అవకాశాలు గురించి చర్చించారు. అమ్మాయిలు సొంత కాళ్ళమీద నిలబడాలని కోరారు. కార్యక్రమంలో మొహనవల్లి గురుమూర్తి, జ్యోతి, శ్రీనివాసులు, వెంకటశివ పాల్గొన్నారు.

## కలికిరిలో పేకాట స్థావరాలపై పోలీసులు దాడులు

19మంది పేకాటరాయుళ్ల అరెస్టు రూ.5లక్షల 90వేలు నగదు

కలికిరి ఫిబ్రవరి 4, ప్రభాతవార్త

కలికిరి పంచాయతీ రెడ్డివారిపల్లి గ్రామం సమీపంలో జరుగుతున్న పేకాట స్థావరాలపై శనివారం సాయంత్రం పోలీసులు దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో 19మందిని అరెస్టు చేసి వారి నుంచి రూ.5లక్షల 90వేలు, 21 ద్విచక్రవాహనాలు స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు కలకడ సిఐ నాగేంద్ర తెలిపారు. దాడుల్లో కలికిరి ఎస్ఐ యోగేశ్వరరరెడ్డి, పీలేరు ఎస్ఐ నరసింహులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారని సిఐ తెలిపారు.

## మోడీ కబడ్డీ టోర్నమెంటు పోస్టర్లు ఆవిష్కరణ

పీలేరు, ఫిబ్రవరి 4 ప్రభాతవార్తః



6,7 తేదీలలో అన్నమయ్య జిల్లా రాజంపేట పార్లమెంటు భారతీయ జనతా యువమోర్చా ఆధ్వర్యంలో మోడీ కబడ్డీ టోర్నమెంటు స్థానిక పీలేరు పట్టణంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలో స్థాయిలో నిర్వహించడం జరుగుతుంది. భారతీయ జనతాపార్టీ మాజీ జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్ రెడ్డి చేతులు మీదుగా బీజేవైఎం జిల్లా అధ్యక్షులు పురుషోత్తం ఆధ్వర్యంలో ఆవిష్కరించడం జరిగింది. ఈటోర్నమెంటుకి సంబం ధించి మొదటి బహుమతి రూ.15వేలు, ద్వితీయబహుమతి రూ.10వేలు, తతీయ బహుమతి రూ.5వేలు ఆసక్తి కలిగినటువంటి యువకులు సోమవారం ఉదయం లోపు పేర్లు నమోదు చేసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా మాట్లా డుతూ భాజాపా ఆధ్వర్యంలో సుభాష్‌చంద్రబోస్ జయంతిని పురస్కరించుకుని ఉత్సవాలలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా బీజేవైఎం ఆద్వర్యంలో కబడ్డీ పోటీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో మహదేవ నాయుడు, రామాంజులు, నాగేందర్‌నాయుడు, నరసింహన్, సుధారాణి, తాతయ్య పాల్గొన్నారు.

## సిద్దేశ్వర స్వామి దేవస్థానంలో 108 భక్తి గీతాలు

కలకడ, ఫిబ్రవరి 4 ప్రభాతవార్తః

శ్రీకామాక్షి సమేత సిద్దేశ్వరస్వామి దేవస్థానం లో 108 భక్తి గీతాలు కార్యక్రమం జయప్రదం చేయాలని మన సంస్కతి కళాసంస్థ (తిరుపతి) ప్రధాన కార్యదర్శి కలకడ రెడ్డెప్ప ఆలయ సమీపంలో ఏర్పాటుచేసిన సమావేశంలో కోరారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గత కాలంలో మారుమూల పల్లె ప్రజలు శ్రమైక జీవన సౌందర్యాన్ని పొందుతూ పాడుకున్న మన సంస్కతి, సాంప్రదాయాలు, జానపద కళలు, భక్తి, భజన పాటలును వెలుగులోనికి తీసుకొచ్చేదానికి సంరక్షించుకునేదానికి ప్రస్తుత వర్తమాన సమాజానికి తెలియజేయడానికి మన సంస్కతి కళా సంస్థ సమాజ హితంతో సేవాభావంతో చేస్తున్నది. చిత్తూరు, తిరుపతి, అన్నమయ్య జిల్లాలలోని గాయనీ గాయకులు భక్తులు పై కార్యక్రమంలో పాల్గొని భక్తి పాటలు పాడాలనుకునే కళాకారులు గాయనీ గాయకులు పూర్తి వివరాల కోసం 9618489171, 9885947361 నెంబర్లకు సంప్రదించాలన్నారు.

## దళితుల్ని అవమానిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలి : సిపిఐ

కేవి.పల్లె, ఫిబ్రవరి 4 ప్రభాతవార్తః



మండలంలోని తిమ్మాపురం గ్రామం లో దళిత మహిళలని అవమా నిస్తున్న సంఘమిత్ర నాగసులోచన సీసీ కవితల పై చర్యలు తీసుకోవాలని సీపై నియో జక వర్గ కార్యదర్శి టీఎల్ వెంకటేష్ డిమాండు చేశారు. పేద దళిత మహిళలను ఆదుకోవాలని ప్రభుత్వం అనేక పథకాలను ప్రవేశపెట్టిన వారి దరిచేరకుండా బ్యాంకు రుణాలతో ముడిపెడుతూ వారిని అనేక ఇబ్బందులకు గురిచేస్తు వారిని ఆర్థికంగా బలపడకుండా ఈసంఘమిత్ర సీసీ వ్యవహరిస్తున్నారని వారు అన్నారు. ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీలను అభివద్ధి చెందే విధంగా చేయాలని ఉన్నతి అనే పథకంతో నిధులు కేటాయించిన అవి వారికి అందకుండా చేస్తున్నారన్నారు. ఇలాంటి వారిపై మండలస్థాయి అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని కోరారు.

## శ్రీ లక్ష్మీ నరసింహ స్వామికి ప్రత్యేకాభిషేకాలు



ప్రత్యేక అలంకరణలో లక్ష్మీనరసింహస్వామి, అన్నదాన కార్యక్రమం

గోపవరం,ఫిబ్రవరి 4 ప్రభాతవార్త;

మండలంలోని వల్లెరవారిపల్లెకు శివార్లలో వెలసిన మహిమాణ్విత శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారికి మాఘ మాస ప్రారంభం రెండవ శనివారం ఉదయం ప్రత్యేకాభిషేకాలను నిర్వహించారు.ఆలయ పూజారి పెంచలయ్య ఆద్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. స్వామిని దర్శించు కోవడంతోనే ఏర్పడిన చీడ పీడలు నివారించబడుతున్నాయని భక్తులు ఆనందోత్సాహాలను వ్యక్తం చేస్తోన్నారు. అందుబాటులో ఉన్న ఈ స్వామిని అదిక సంఖ్యలో భక్తులు ప్రతి నిత్యం దర్శించుకోంటున్నారు.అదే విదంగా ప్రతి శనివారం ఈ స్వామి దగ్గర ప్రత్యేక పూజా కార్యక్రమాలు జరుగుతున్నాయి.అంతే కాకుండా పలు రకాలైన సమస్యలను ఎదుర్కొంటున్న బాదితులు శ్రీ లక్ష్మీనరసింహ స్వామిని దర్శించుకొని ప్రశాంతమైన జీవనాన్ని గడుపుతున్నారు.అద్దంకికి చెందిన కీ.శే, కొత్తూరుకు చెందిన నాగేశ్వర్‌రావు ధర్మపత్ని కల్యాణి కుమార్తెలు భగవతి నర్మదలు అన్నదానానికి అవసరమైన ఆర్థక సహాయాన్ని అందచేసారు.కార్యక్రమంలో కడప అసిస్టెంటు రిజిస్ట్రారు డివిజన్ కో- ఆపరేటివ్ అధికారి శ్రీదర్ శ్రీనివాస్,బోస్, పరిసర గ్రామాలకు చెందిన భక్తులు పాల్గొంన్నారు.

## పేదలపై జగన్ ప్రేమను అర్థం చేసుకోండి : ఎమ్మెల్యే

ముద్దనూరు ఫిబ్రవరి 4, ప్రభాతవార్త



పేదలను అన్ని విధాల ఆదుకునేందుకు ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి చూపే ప్రేమను అర్థం చేసుకోవాలని జమ్మలమడుగు ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం ముద్దనూరు పట్టణంలోని ఎల్‌ఎం కాంపౌండ్ లో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఇక్కడి ప్రజలతో ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి మాట్లాడారు. పేదరికంతో ఇబ్బందులు పడే వారిని ఆదుకునేందుకు ఆయా కుటుంబాలకు లక్షలాది రూపాయలను ప్రభుత్వ పథకాల ద్వారా ముఖ్యమంత్రి వైయస్ జగన్ అందిస్తున్నారన్నారు. కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి గడప గడపకు వెళ్లి వారి సమస్యలను అడిగి తెలుసు కున్నారు. అధికారులతో అప్పటి కప్పుడే ఆయా సమస్యల పైన మాట్లాడి పరిష్కార చర్యలను చేపట్టారు. కార్యక్రమంలో ముద్దనూరు మాజీ మండల అధ్యక్షుడు కె.వి మునిరాజా రెడ్డి, ముద్దనూరు మండల వైఎస్సార్సీపీ కన్వీనర్ శ్రీధర్ రెడ్డి, ముద్దనూరు మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ సరళ, మాజీ సర్పంచ్ నాగమల్లమ్మ, ప్రముఖ నాయకులు డాక్టర్ నవ జ్యోత్ రెడ్డి, నాయి బ్రాహ్మణ సంఘం జిల్లా అధ్యక్షుడు గుర్రప్ప, ముద్దనూరు మండల సచివాలయ కన్వీనర్ సుమంత్ యాదవ్, ముద్ద నూరు మేజర్ గ్రామ పంచాయతీ ఉప సర్పంచ్ వీరాంజనేయరెడ్డి, రమేష్ శంకర్ రెడ్డి పాల్గొన్నారు.

## పంట కోత ప్రయోగాలపై అవగాహన సదస్సు

పెండ్లిమర్రి, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త:



పెండ్లిమర్రి మండలం రంపతాడు గ్రామంలో శనివారం పంట కోత ప్రయోగాల అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమానికి సూపర్‌వైజర్ అధికారి గా డీపిఓ నాగేశ్వరరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు వెంకటరెడ్డి పొలంలో 5కు5 మీటర్లలో 3.600 కేజీలు మరియు చంద్రశేఖర్‌రెడ్డి పొలంలో 5కు5 మీటర్లలో 2.050 కేజీల దిగుబడి రావడం జరిగిందన్నారు. తద్వారా రైతులకు ఆయన సలహాలు, సూచనలు అందించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి బ్లెస్సీ, ఇన్సూరెన్స్ ప్రతినిధి వరప్రసాద్, వీపిఏ అశోక్‌కుమార్, గ్రామ రైతులు పాల్గొన్నారు.

## 18వ మహాసభలను జయప్రదం చేయండి : ఎఐఎస్ఎఫ్

పెండ్లిమర్రి, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త:

విద్యార్థి పోరాటాల ద్వారా సాధించుకున్న హక్కులి ఈ రోజు దేశంలో ప్రజాస్వామ్యం మాటున నియంతృత్వ పోకడలతో ఆటంకం కలిగించే విధంగా పాలకులు పాలసీలు తయారవుతున్నాయని ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి జి.వల రాజు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యా రంగంలో కూడా మతోన్మాదాన్ని ప్రేరేపితం చేసే విధంగా బలవంతంగా విద్యార్తులపై రుద్దే ప్రయ త్నం జీవో 117 చేస్తోందని ఇలాంటి జీవోను వెంటనే రద్దు చేయాలన్నారు. విభ జన హామీల్లో పొందుపరిచిన కడప ఉక్కు పరిశ్రమకు నిదులు కేటాయించి వెంటనే ప్రపారంభించాలన్నారు. 18న కడప జిల్లా మహా సభలు వేదిక కాబోతున్నదని ప్రతి ఒక్కరూ ఈ సభలను జయప్రదం చేయాలని కోరారు. మహాసభల కరపత్రాలను విడుదల చేశారు. కార్యదర్శి శ్రీకాంత్, అధ్యక్షుడు అజయ్, సహాయ కార్యదర్శి పవన్, ఉపాధ్యక్షులు అఖిల్, దివాకర్, నాయకులు రెడ్డయ్యను ఎన్నుకున్నారు.

## వంతెనను ప్రారంభించిన ఎమ్మెల్యే

జమ్మలమడుగు, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త:



రాష్ట్రంలో అకాల వర్షాలు, వరదల కారణంగా జమ్మలమడుగు నుంచి ముద్దనూరుకు వెళ్లే దారిలో ఉన్న పెన్నా నదిపై గల వంతెన కుంగి రాకపోకలు నిలిచిపోయి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడడంతో ఎమ్మెల్యే డా.సుధీర్‌రెడ్డి రాత్రనక పగలనక దగ్గరుండి పర్యవేక్షణ చేస్తూ వంతెన నిర్మాణానికి అహర్నిశలు కృషి చేసి శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా రాకపోకలు సాగడంతో ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పలువురు అధికారులు, నాయకులు పాల్గొన్నారు.

## ముమ్మరంగా వాహనాలు తనిఖీ

సిద్దవటం, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త:



మండల కేంద్రమైన సిద్దవటం పెన్నానది వంతెన వద్ద శనివారం ఎస్సై తులసీ నాగప్రసాద్ ముమ్మరంగా వాహనాల తనిఖీ చేపట్టారు. డ్రైవింగ్ లైసెన్సు, ఇన్సూరెన్స్, రికార్డులు లేని వాహనాలకు జరిమానా విధించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ ప్రయాణికులు ప్రతి ఒక్కరూ జాగ్రత్తలు పాటిస్తూ వాహనాలను నడపాలన్నారు. వాహనాలను నడిపేటప్పుడు తప్పని సరిగా వాహనాలకు సంబంధించిన రికార్డులు సక్రమంగా ఉండాలన్నారు. రోడ్డు భద్రతా చర్యలు పాటించాలన్నారు. మితిమీరిన వేగం వద్దని హెల్మెట్ తప్పని సరిగా ధరించాలన్నారు. కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## మల్లయ్యకొండకు రెండు పాడె దూడలు వితరణ

తంబళ్లపల్లె, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త:



తంబళ్లపల్లె మండలంలోని మల్లయ్య కొండ శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామికి ఇరువురు భక్తులు 2 దేశీయ పాడె దూడలను స్వామి వారికి వితరణగా ఇచ్చారు. మండలంలోని బాలిరెడ్డి గారిపల్లె పంచాయతీ దివంగత మాజీ సర్పంచ్ గుండ్లపల్లి రమణారెడ్డి సోదరుడు గుండ్లపల్లి సాంబశివారెడ్డి, దేవరబురుజు స్టోర్ డీలర్ వేమ నారాయణ రెడ్డిలు విడివిడిగా పాడె దూడలను ఆలయ పూజారి ఎదుట స్వామి వారికి పూజలు నిర్వహించి దేవస్థానానికి అందజేశారు. ఈ సందర్భంగా దాతలు మాట్లాడుతూ ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్‌రెడ్డి మల్లయ్య కొండకు చేసిన అభివృద్ధి మమ్మల్ని చైతన్యపరిచిందని ఆయన సేవకు నిదర్శనంగా మల్లయ్య కొండ మరింత అభివృద్ధి బాటలో నిలవాలని ఆకాంక్షిస్తూ కొండలో పాడి సంతతి మరింత అభివృద్ధి చెందాలనే ఉద్దేశంతో పాడె దూడలను వితరణ చేసినట్లు తెలిపారు.

## జగనన్న కాలనీల నిర్మాణం భేష్ : డిఎల్‌డిఒ

తంబళ్లపల్లె, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త:



తంబళ్లపల్లె పంచాయతీ ఇట్నేవారి పల్లి వద్ద నిర్మిస్తున్న జగనన్న కాలనీల నిర్మాణం బాగుందని ఇదే స్ఫూర్తిని మండలం మొత్తం ఆదర్శంగా తీసుకోవాలని డీఎల్‌డీవో లక్ష్మీపతి సూచించారు. శనివారం ఆయన ఎంపీడీవో ఆనంద్‌కుమార్, ఇంజినీరింగ్ అసిస్టెంట్ శేషాద్రి, కార్యదర్శి రమణ, సర్పంచ్ నీలూఫర్ ఆధ్వర్యంలో కాలనీని ఆకస్మి తనిఖీ చేశారు. ఈ సందర్భంగా డీఎల్‌డీవో మాట్లాడుతూ ప్రభుత్వం, ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్‌రెడ్డి పేదలకు అంది స్తున్న పక్కా ఇళ్ల నిర్మాణం వేగవంతానికి అధికారులు, ప్రజా ప్రతినిధులు సంయమనంతో పని చేస్తే ఫలితాలు వస్తాయని ఎంపీడీవో ఆనంద్‌కుమార్‌ను ఆయన ఆదేశించారు.

## మండల పాత్రికేయుల కమిటీ నియామకం

కాశినాయన, ఫిబ్రవరి 04 ప్రభాతవార్త :

మండలంలోని నరసాపురంలో మండల ప్రింట్ మీడియా సభ్యులందరూ కలిసి కమిటీని ఏర్పాటుచేశారు. ఈ కమిటీలో అధ్యక్షులుగా నరసింహా రెడ్డి, ఉపాధ్యక్షులుగా ఎదురు భాస్కర్ రెడ్డి, గౌరవ అధ్యక్షులుగా వెంకటరెడ్డి, గౌరవ సలహాదారుగా గుడిమె బాలస్వామి, ప్రధాన కార్యదర్శిగా పి.సాల్మన్, సెక్రటరీగా మహబూబ్ బాష, జాయింట్ సెక్రటరీగా వి.చంద్రశేఖర్ రెడ్డి, కమిటీ మెంబర్లుగా ఒ.రాజు, పి.బాలాజీలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా పలువురు పాత్రికేయులు మాట్లాడుతూ పత్రికా కమిటీని ఏర్పరచుకోవడం తమకు ఎంతో సంతోషంగా ఉందన్నారు. మండలంలో పాత్రికేయులుగా పనిచేస్తున్న వారందరికీ ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం కడప జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఎదురు సుబ్బారెడ్డి అభినందనలు తెలిపారు.

## ఎమ్మెల్యే తీరుతో పెద్దేరు కాలువలకు మహర్ధశ

తంబళ్లపల్లె, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త:



తంబళ్లపల్లె మండలానికి సాగుకు జీవగర్రగా నిలిచిన పెద్దేరు ప్రాజెక్టు ఆయకట్టు సాగునీరు ఉన్నా ఉపాధి పనుల సద్వినియోగం కాకపోవడంపై ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్‌రెడ్డి దృష్టి సారించి పిల్ల కాలువల నిర్మాణానికి ఆదేశాలు జారీ చేశారు. ఎమ్మెల్యే ఆదేశాలతో ఇప్పటికే నాలుగు మారులు వృథా అవుతున్న నీటిని సద్వినియోగం చేసుకోవాలని రైతుల నుత్తేజపరిచి రబీ సాగుకు నీరు అందించడానికి మాజీ సర్పంచ్ ప్రస్తుత వాటర్‌హెడ్ ఛైర్మన్ వై.వి.రమణారెడ్డి, ఉపాధి హామీ ఇన్‌ఛార్జి ఏపీవో రామన్న, క్షేత్ర సహాయకులు నరసింహులు, ప్రాజెక్టు పరిధిలోని కాలువల పూడికతీత, నిర్మాణాలకు శ్రీకారం చుట్టారు. ఈ పనుల వల్ల స్థానిక కూలీలకు పనులతో పాటు రబీ సాగు రైతులకు ఎంతో ఉపయోగపడుతుందని ఆయకట్టు రైతులు ఎమ్మెల్యేకి ఉపాధి సిబ్బందికి, ప్రజా ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు. గతంలో ప్రాజెక్టు నిండితే సుమారు 5వేల ఎకరాల రబీ సాగు అయ్యేదని నేడు సైతం పూర్వ వైభవం తీసుకు రావాలని ఎమ్మెల్యే ఆకాంక్షిస్తున్నట్లు సర్పంచ్ చిన్న రాయుడు, సహదేవరెడ్డి, చెన్నకేశవరెడ్డి ఆకాంక్షిస్తున్నారు.

## నివాళి అర్పించిన సుగవాసి ప్రసాద్ బాబు

రాయచోటి రూరల్, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త:



రాయచోటి పట్టణం మాసాపేట, మునెప్పగారిపల్లెకు చెందిన సంకా సుబ్బమ్మ శనివారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న మాజీ టీటీడీ పాలక మండలి సభ్యులు రాయచోటి తెదేపా నాయకులు సుగవాసి ప్రసాద్‌బాబు ఆమె భౌతిక కాయానికి నివాళి అర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

## వీడ్కోలు సమావేశంలో మదన్‌మోహన్‌రెడ్డి

రాయచోటి రూరల్, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త:



రాయచోటి మున్సిపాలిటీ పరిధిలోని ఎగువ అబ్బవరంలో అర్చన విద్యా సంస్థల్లో అర్చన అగ్రికల్చర్ పాలిటెక్నిక్ వెటర్నరీ పాలిటెక్నిక్ విద్యార్థులు ద్వితీయ సంవత్సరం పూర్తి చేసుకొని వెళ్తుండడంతో వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు. అనంతరం అర్చన విద్యా సంస్థల కరస్పాండెంట్ డా.పి. మధన్‌మోహన్‌రెడ్డి మాట్లాడుతూ వ్యవసాయ పాలిటెక్నిక్ వెటర్నరీ పాలిటెక్నిక్ పూర్తి చేసుకున్న విద్యార్థులకు సచివాలయాలలో అగ్రికల్చర్ అసిస్టెంట్ వెటర్నరీ అసిస్టెంట్ రైతు భరోసా కేంద్రాలలో ప్రభుత్వం కేటాయించిన ఉద్యోగులకు అర్హులని తెలిపారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ సతీమని లక్ష్మీ, ప్రిన్సిపల్ డా.రమేష్, డా.టి మౌలాలి, డా.ప్రసాద్, శ్యాం, సేంద్రీయ వ్యవసాయ నిపుణులు మల్ రెడ్డి, ముత్యాలదేవి, అపూర్వ కల్యాణి, అశోక్, రాజశేఖర్‌నాయుడు, విద్యార్థులు పాల్గొన్నారు.

## సచివాలయ సిబ్బంది సమయపాలన పాటించాలి

దువ్వూరు, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త:



మండల పరిధిలోని 15 గ్రామ సచివాలయాల్లో పని చేస్తున్న సచివాలయ సిబ్బంది సమయపాలన పాటించాలని ఎంపీడీవో జగదీశ్వర్‌రెడ్డి అన్నారు. శనివారం మండల పరిధిలోని చిన్నసింగనపల్లె గ్రామ సచివాలయాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సచివాలయంలోని వివిధ శాఖలకు చెందిన రికార్డులు పరిశీలించి వాలంటీర్లు, సచివాలయ సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఆయుస్మాన్ భారత్ సర్వేను 3 రోజుల లోపు పూర్తి చేయాలని వాలంటీర్లను ఆదేశించారు. సచివాలయ సిబ్బంది రోజు సమయ పాలన పాటించి ఉదయం 10 గంటలకు హాజరు కావాలని సాయంత్రం 5 గంటలకు వెళ్లాలని రోజుకు 3 సార్లు బయోమెట్రిక్ వేయాలని తెలిపారు. ప్రతి రోజు మధ్యాహ్నం 3 గంటలకు స్పందన కార్యక్రమం నిర్వహించాలని సచివాలయానికి వచ్చిన ప్రజలకు వారి పనులు అడిగి తెలుసుకొని సమాధానాలు ఇవ్వాలన్నారు. ప్రభుత్వ పథకాలు అర్హులైన వారికి అందేలా చూడాలన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ఆనందరాజు, మౌనిక, సిబ్బంది పాల్గొన్నారు.

## పాదయాత్రలో లోకేష్‌కు బ్రహ్మారథం

కడప వైద్యవిభాగం, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త:



తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ నిర్వహిస్తున్న యువగళం పాదయాత్ర కుప్పం నుంచి ఇచ్ఛాపురం వరకు కార్యక్రమంలో 9వ రోజు చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజకవర్గంలో లోకేష్‌కు మద్దతుగా ఆలంఖాన్‌పల్లి సీనియర్ నాయకులు లక్ష్మీరెడ్డి, 49వ డివిజన్ కార్పొరేటర్ ఉమాదేవి, టీడీపీ నాయకులు మన్‌మోహన్‌రెడ్డిలు పాల్గొన్నారు. పాదయాత్రలో ప్రభుత్వం చేస్తున్న పనులను ప్రజలకు వివరిస్తూ బీసీలకు చేసిన అన్యాయాన్ని ఎత్తి చూపుతూ యాత్రలో ముందుకు సాగారు. ఈ పాదయాత్ర ద్వారా ప్రజలకు మంచి సందేశాన్ని లోకేష్ అందిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు ఆలంఖాన్‌పల్లె జయరాంరెడ్డి, ఓబుల్‌రెడ్డి, భద్రయ్య పాల్గొన్నారు.

## నేడు అభయాంజనేయ స్వామి అష్టమ వార్సికోత్సవ వేడుకలు

బద్వేలు అర్బన్, ఫిబ్రవరి 04 ప్రభాతవార్త :



పట్టణంలోని పోరుమామిళ్ళ రోడ్ దిగువ బ్రాహ్మణ వీధిలో వెలసిన శ్రీ కాశీ విశ్వనాధ స్వామి, శ్రీ సీతాలక్ష్మణ హనుమత్ సమేత శ్రీ కోదండరామ స్వామి, శ్రీ అభయాంజనేయ స్వామి దేవస్థానం అష్టమ వార్షిక మహోత్సవాలు శనివారం సాయంత్రం నుండి ఘనంగా ప్రారంభమయ్యాయి. ముందుగా కలశ స్థాపన, శ్రీ విష్ణు లలిత సహస్రనామ పారాయణం కార్యక్రమాలను వేద పండితుల మంత్రోచ్చరణల మధ్య నిర్వహించారు. నేడు ఆదివారం ఉదయం 6 గంటల నుండి ప్రాత: కాల పూజ, ఆంజనేయ స్వామికి విశేష అభిషేకములు, అలంకరణ తో పాటు ప్రత్యేక అర్చనలు, శాంతి హోమం, పూర్ణాహుతి క్యాక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. అనంతరం ఉదయం 10 గంటల నుండి ఏక కాలంలో శ్రీ సీతారామ శ్రీ శివ పార్వతుల కళ్యాణ మహోత్సవ కార ్యక్రమాలను శాస్రోక్తంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. అనంతరం ఆలయానికి వచ్చిన భక్తులకు అన్న ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని, సాయంత్రం 6 గంటల నుండి పూలంగి సేవ, ఏకాంత సేవ కార్యక్రమాలను శ్రీ మారుతీ భజన మండలి, శ్రీ మారుతీ సేవా సమితి ట్రస్ట్ సెక్రటరి ఆవుల శ్రీనివాసరావు, ట్రెజరర్ బ్రహ్మశ్రీ కనుమళ్ళ సత్యనారాయణ శర్మ, ఆలయ ప్రధాన అర్చకులు సి.రమేష్ బాబు (చిట్టి స్వామి) ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించడం జరుగుతుందని వారు తెలియజేశారు. కావున ఈ కార్యక్రమాలలో పట్టణ, పరిసర ప్రాంత ప్రజలందరూ స్వామివారిని దర్శించుకొని కాయా కర్పూరం సమర్పించుకొని తమ మొక్కులను తీర్చుకొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని తెలిపారు.



కోరిన కోర్కెలు తీర్చే శ్రీ కాశీ విశ్వనాధ స్వామి, శ్రీ సీతా లక్ష్మణ హనుమత్ సమేత శ్రీ కోదండరామ స్వామి, శ్రీ అభయాంజనేయ స్వామి అష్టమ వార్షిక బ్రహ్మోత్సవాలలో బద్వేలు పట్టణ, పరిసర ప్రాంత ప్రజలందరూ పాల్గొని జరగబోవు వార్షికోత్సవ కార్యక్రమాలను జయప్రదం చేయాలి.

– ఆవుల శ్రీనివాసరావు, ఆలయ సెక్రటరి.



వైభవంగా శ్రీ సీతారమ శివ పార్వతుల కళ్యాణోత్సవం: ఈ నెల 5వ తారీఖున పోరుమామిళ్ళ రోడ్‌లో వెలసి శ్రీ కాశీ విశ్వనాధ స్వామి, శ్రీ సీతా లక్ష్మణ హనుమత్ సమేత శ్రీ కోదండరామ స్వామి, శ్రీ అభయాంజనేయ స్వామి దేవస్థానంలో అష్టమ వార్షికోత్సవం పురస్కరించుకొని ఏక కాలంలో శ్రీ సీతారామ శ్రీ శివ పార్వతుల కళ్యాణ మహోత్సవాన్ని కన్నుల పండువగా నిర్వహించడం జరుగుతుంది. స్వామివారి కళ్యాణోత్సవంలో భక్తాదులందరూ పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కాగలరు.

– బ్రహ్మశ్రీ కనుమర్ల సత్యనారాయణ శర్మ, ఆలయ ట్రెజరర్.

## ఉపాధ్యాయుల అక్రమ అరెస్ట్ హేయమైన చర్య

– డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ముడియం చిన్ని

బద్వేలు అర్బన్, ఫిబ్రవరి 04 ప్రభాతవార్త :



సీపీఎస్ రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్దరించాలని డిమాండ్ చేస్తూ కృష్ణా జిల్లా గన్నవరంలోని ధర్మ స్థలిలో నిన్నటి రోజున జరిగిన సీపీఎస్ సంకల్ప దీక్ష శిబిరాన్ని పోలీసులు భగ్నం చేసి యుటిఎఫ్ రాష్ట్ర నాయకులను అరెస్ట్ చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తూ డివై ఎఫ్ఐ, సీఐటియు బద్వేలు పట్టణ కమిటీల ఆధ్వర్యంలో పాత్రికేయుల సమా వేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు చిన్ని, సీఐ టియు జిల్లా కార్యదర్శి కె.నాగేంద్ర బాబు మాట్లాడుతూ యుటిఎఫ్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు శాంతి యుతంగా గన్నవరం సమీపంలో చేపట్టిన సంకల్ప దీక్షను భగ్నం చేయడం పట్ల ఎక్కడికక్కడే యుటిఎఫ్ నాయకులను దిగ్బంధించి అరెస్ట్ చేయడం దుర్మార్గమైన చర్య అని వారు పేర్కొన్నారు. హామీలను నెరవేర్చాలని ఉద్యమాలు చేస్తున్న ఉపాధ్యాయులపై నిర్బంధకాండను ప్రయోగించడం రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యానికి పరాకాష్ట అన్నారు. సీపీఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్దరించేంత వరకూ ఉపాధ్యాయులు చేసే పోరాటంలో ప్రత్యక్షంగా డివైఎఫ్ఐ, సీఐటియు సంఘాలు భాగస్వాములవుతాయని తెలిపారు. కార్యక్రమంలో డివైఎఫ్ఐ పట్టణ నాయకులు ఇమ్మానియేల్, రామకృష్ణ, సీఐటియు పట్టణ నాయకులు శ్యామ్ ప్రవీణ్, హరి పాల్గొన్నారు.

## లోకేష్ పాదయాత్రకు పెరుగుతున్న ఆదరణ : టిడిపి

కడప వైద్యవిభాగం, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త:



నారా లోకేష్ పాదయాత్ర రోజు రోజుకు పెరుగుతున్న ఆధరణ చూసి తాడేపల్లి ప్యాలెస్‌లో ఉన్న జగన్‌కు ఓటమి భయంతో చెమటలు పడుతున్నాయని ఆ భయంతోనే జగన్ కొందరు అధికారులు, పోలీసుల్ని తమ చెప్పు చేతుల్లో పెట్టుకొని పాదయాత్రకు అడుగడుగునా అడ్డంకులు సృష్టిస్తున్నారని కడప అసెంబ్లీ ఇన్‌చార్జి వి.ఎస్. అమీర్‌బాబు అన్నారు. ఈ సందర్భంగా ఆయన యువ గళం పోస్టరును ఆవిష్కరించి మాట్లాడుతూ మొన్న పాదయాత్ర బంగారుపాళ్యం చేరుకోగానే విద్యుత్తు నిలిపారని, యువగళం కార్యకర్తలతో దాడి జరిపారని పలమనేరు ఎస్సై మల్లికార్జున గజేంద్ర అనే యువగళం వాలంటీరుపై దాడి చేసి గాయపరిచా రన్నారు. లోకేష్ యాత్ర వంద కి.మీ పూర్తికాక ముందే వైసీపీ నేతల ప్యాంట్లు తడుస్తున్నాయని అందుకే అడ్డంకులు సృష్టిస్తున్నారన్నారు. జగన్‌కు తొత్తులుగా వ్యవహరిస్తున్న పోలీసులు ఖాకీ దుస్తులు వదిలి ఖైదీ దుస్తులు ధరించక తప్పదని హెచ్చరించారు. సమావేశంలో నగర అధ్యక్షుడు శివకొండా రెడ్డి, ప్రేమ్‌కుమార్, ఇమ్రాన్, రెహ్మాన్, కొండా సుబ్బయ్య పాల్గొన్నారు.

## దారి సమస్య పరిష్కారం

కలకడ, ఫి బ్రవరి 4 ప్రభాతవార్తః



మండలంలోని కె.బాటవారిపల్లె గ్రామ పంచాయతీ గరుడప్పగారిపల్లెలో నివాసం ఉంటున్న ప్రజలు తమ గ్రామానికి దారికి అడ్డంగా రామచంద్రారెడ్డి కుమారుడు రెడ్డి కష్ణయ్య అతని కుటుంబ సభ్యులు కలిసి సిమెంటు రోడ్డుపై రాతికూసాన్ని నాటారని ఈదారి సమస్యపై మండల రెవెన్యూ అధికారికి వినతి పత్రాన్ని అందజేశారు. ఈవిషయంపై రెవెన్యూ అధికారులు, పంచాయతీ కార్యదర్శి, వీఆర్‌ఓలు గరుడప్పగారిపల్లెకు వెళ్లి రెడ్డి కష్ణయ్యను పిలిపించి వారితో చర్చించి రోడ్డుపై నాటిన రాతి కూసాన్ని తొలగించి ఆగ్రామానికి దారి సమస్య పరిష్కరించారని ప్రజలు తెలిపారు.

## నిరుద్యోగులకు ఉపాధి కల్పించడమే ముఖ్యమంత్రి లక్ష్యం

ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు

రైల్వేకోడూరు రూరల్, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త



రాష్ట్రంలోని నిరుద్యోగుల పట్ల ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వారి అభ్యున్నతికి ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలుగా ఏర్పాటు చేసేందుకు నిత్యం శ్రమిస్తున్నారని రైల్వేకోడూరు ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు అన్నారు. శనివారం మండల అభివృద్ధి కార్యాలయ సమావేశ మందిరంలో ప్రత్యేకంగా నిరుద్యోగులైన ఎస్‌సి, ఎస్‌టి, మైనార్టీ. బిసి రంగాల వారికి ఔత్సాహికంగా పారిశ్రామికవేత్తలుగా మార్చేందుకు ముఖ్యమంత్రి పారిశ్రామిక రంగాలకు ప్రాధా న్యతను ఇస్తున్నారని అన్నారు. బ్యాంకుల ద్వారా సబ్సిడీ రుణాలను ఏర్పాటు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం ఎంతో కృషి చేస్తున్నదని ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు అన్నారు. కార్యక్రమంలో జిల్లా పరిశ్రమల అధికారి నాగరాజు, హౌసింగ్ డిఇ కుప్పుస్వామి, డిఎల్‌డిఒ మూర్తి, పంచాయతిరాజ్ డిఇ బాలనర సింహులు, మండల కన్వీనర్ సుధాకర్‌రాజు, ఎంపిడిఒలు, తహశిల్దారులు పాల్గొన్నారు.

## వ్యవసాయ ప్రగతిపై ప్రత్యేక సమావేశం

రైల్వేకోడూరు రూరల్, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త



రైల్వేకోడూరు మండలంలోని వ్యవసాయ కార్యాలయంలో జిల్లా వ్యవసాయాధికారి ఉమామహేశ్వరి, వ్యవసాయ సంబంధిత సిబ్బందితో ఆమె మాట్లాడుతూ జిల్లాలోని వ్యవసాయ సలహా మండలి, గ్రామసచివాలయ సిబ్బంది రైతు భరోసా కేంద్రాల్లో అప్రమత్తంగా రైతులకు అందుబాటులో ఉండి వారికి సరైన సలహాలను, సూచనలను అంద జేయాలని, ప్రస్తుతం పలు రకాల పంటలకు వచ్చే మందుల పట్ల రైతులను అప్ర మత్తంగా ఉండేవిధంగా రైతులను చైతన్య పరచాలని ఆమె తెలిపారు. ముఖ్యంగా ఇటీవల ప్రాంతాల్లో పంటలకు వచ్చే తెగుళ్లను, నాసిరక మందుల పట్ల రైతు భరోసా కేంద్రాల్లో రైతులకు సలహాలను అందజేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రైల్వేకోడూరుకు చెందిన వ్యవసాయ ఉప సంచాలకులు కవిత, వ్యవ సాయాధికారి సుధాకర్‌తో పాటు రైతుభరోసా కేంద్రాల సిబ్బంది పాల్గొన్నారు.

## దుండగులు చోరీ

నందలూరు, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త

నందలూరు మండలం టంగుటూరు పంచాయతి పరిధిలోని టివి రాచపల్లెలో నివాసం ఉంటున్న పండేటి మోహన్‌రాజు ఫిర్యాదు మేరకు అతను 2వ తేదిన బోయనపల్లెలోని బంధువుల ఇంటికి వెళ్లి తిరిగి శనివారం ఉదయం ఇంటికి వచ్చి చూసే సమయానికి ఇంటి తాళాలు, బీరువాలు పగులగొట్టి 5 తులాలు బంగా రు, 2 లక్షల నగదు దొంగలించినట్లు నందలూరు పోలీసుస్టేషన్‌లో శనివారం ఫిర్యాదు చేయడం జరిగిందని ఎస్ఐ మైనుద్దీన్ తెలిపారు. దీనిపై కేసు నమోదు చేసి విచారణ చేపడుతున్నట్లు ఆయన అన్నారు.

## ప్రతి ఫిర్యాదును ఓపికతో విని పరిష్కరించాలి

కడప క్రైం, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త:

పోలీసుస్టేషన్‌కు వచ్చే బాధితుల పిర్యాదులను ఓపికతో విని పరిష్కరించాలని కడప డీఎస్పీ బి.వెంకట శివారెడ్డి తెలిపారు. శనివారం కడప తాలూకా పోలీసుస్టేషన్ కడప డీఎస్పీ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీసు స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదుదారులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. పెండింగ్ కేసులను వెంటనే పరిష్కరించాలన్నారు. అసాంఘిక కార్య కలాపాలైన మట్కా, క్రికెట్ బెట్టింగ్, గ్యాంబ్లింగ్ లాంటి వాటిపై దృష్టి సారించాలన్నారు. పలు రికార్డులు పరిశీలించారు. సీఐ ఉలసయ్య, ఎస్సై తాహీర్ హుసేన్, ఏఎస్సై వెంకటేశ్వర్లు, సిబ్బందికి తగిన సూచనలు చేశారు.

**డాక్యుమెంట్సు పోయినవి**

నర్రెడ్డి ప్రభాకర్‌రెడ్డి తండ్రి సంగిరెడ్డి డోర్.నెం. 3/144, అయ్యావారుపల్లె గ్రామం, వీరపునాయుని పల్లె (మం), వైఎస్ఆర్‌జిల్లా, ఎపి. మా ఒరిజినల్ డాక్యుమెంట్సు 1). 6703/1981, 2) 1563/1986, 3). 1970/1995 పైడాక్యుమెంట్సు ఉరుటూరు నుంచి వి.యన్.పల్లెకు ప్రయాణిస్తుండగా పోయినవి. డాక్యుమెంట్సు దొరికినవారు పై అడ్రసుకు తెలుపగలరు.

# ఆర్థిక స్థోమత లేని పేదలకు ప్రభుత్వమే ఉచితంగా న్యాయసేవలు

**ఈనెల 11న జాతీయ లోక్అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలి**

**జూనియర్ సివిల్‌జడ్జి సంధ్యారాణి**




కూచివారిపల్లెలో న్యాయవిజ్ఞాన సదస్సులో మాట్లాడుతున్న జూనియర్ సివిల్‌జడ్జి సంధ్యారాణి

రాజంపేట అర్బన్, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త

కోర్టుల్లో తమ కేసులను నడుపుకొనేందుకు ఆర్థిక స్థోమత లేని పేదలకు ప్రభుత్వమే ఉచితంగా న్యాయసేవలను అందిస్తుందని రాజంపేట జూనియర్ సివిల్‌జడ్జి సంధ్యారాణి పేర్కొన్నారు. శనివారం కూచివారిపల్లెలో న్యాయవిజ్ఞాన సదస్సులో ఆమె మాట్లాడుతూ ప్రజలకు న్యాయసేవలు అందించడంతో పాటు హక్కులు, న్యాయ సలహాలు అందించేందుకే న్యాయవిజ్ఞాన సదస్సులు ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈనెల 11న జరిగే జాతీయ లోక్అదాలత్ కార్యక్రమాన్ని కోర్టుల్లో వివిధ కేసుల నిమిత్తం తిరిగేవారు రాజీమార్గం ద్వారా పరిష్కరించుకోవాలని ఆమె కోరారు. రాజీమార్గమే రాజమార్గమని అన్నారు. సివిల్, క్రిమినల్, ప్రామిసరి నోట్, చెక్‌బౌన్స్ తదితర కేసులు ఏవైనా పరస్పర రాజీమార్గం ద్వారా పరిష్కరించుకోవాలని కోరారు. కేసుల పరిష్కారానికి లోక్అదాలత్ ఉత్తమ మార్గమని పేర్కొన్నారు. అందుకే ప్రతిఒక్కరు ఈనెల 11న జరిగే జాతీయ లోక్ అదాలత్‌లో కేసులు పరిష్కరించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కూచివారిపల్లె పంచాయతి సెక్రటరి నరసింహులు, న్యాయవాదులు శ్రీనివాసులు, నాగేశ్వరచౌదరి, స్థానిక సర్పంచ్ తదితరులు పాల్గొన్నారు.

# వైద్యసిబ్బంది తప్పక ముఖ ఆధారిత హాజరు వేయాలి

**-పక్కాగా ఫ్యామిలీ ఫిజీషన్ అమలు కావాలి**

**-క్రమం తప్పకుండా బాలికల హాస్టల్స్ విజిట్ చేసి స్క్రీనింగ్ చేయండి**

**-వైద్య సిబ్బందిని ఆదేశించిన కలెక్టర్ గిరీషా పిఎస్**



రాయచోటి.ఫిబ్రవరి04 ప్రభాతవార్త

జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో పనిచేస్తున్న వైద్య సిబ్బంది తప్పనిసరిగా ముఖ ఆధారిత హాజరు వేయాలని జిల్లా కలెక్టర్ గిరీషా పిఎస్ తెలిపారు. శనివారం కలెక్టరేట్‌లోని మినీ వీడియో కాన్ఫరెన్స్ హాల్లో కలెక్టర్ మాట్లాడుతూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు వచ్చే బాధితులుకు బాధ్యతగా వైద్య సేవలు అందించి, రోగులకు భరోసా కల్పించాలన్నారు. వైద్యులు, వైద్య సిబ్బంది విధిగా సమయానికి విధులకు హాజరు కావాలని ఆదేశించారు. ఎన్ సిడి సిడి సర్వే హెల్త్ కార్డు ఐడి క్రియేట్ పక్కాగా చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. ఏఎన్ఎంలు క్రమం తప్పకుండా బిపి, మధుమేహము, హిమోగ్లోబిన్‌ను పరీక్షించుటకు (చిన్నపిల్లలకు), తదితర పరీక్షలు క్రమం తప్పకుండా చేయాలన్నారు. హైరిస్క్ గర్భిణీలపై ప్రత్యేక దృష్టి పెట్టి పక్కా ప్రణాళికతో డెలివరీ డేట్‌కు ముందే ఆసుపత్రికి తరలించాలన్నారు. నిర్లక్ష్యం వహిస్తే మాత్రం చర్యలు తప్పవన్నారు. హైరిస్క్ ప్రెగ్నెన్సీ పేషెంట్‌ల ట్రాన్స్‌పోర్ట్ మీద ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. జిల్లాలో 192 మంది హైరిస్క్ ప్రెగ్నెన్సీలు ఉన్నారని, నాలుగు వారాలు ముందుగానే బర్త్ ప్లానింగ్ చేయించాలన్నారు. నేలఖరికి అనీమియా టెస్టింగ్ 100శాతం జరగాలన్నారు. సంక్షేమ వసతి గృహాలు, పాఠశాలలు, గురుకులాల్లో వైద్య అధికారులు విజిట్ చేసి విద్యార్థులకు వైద్య పరీక్షలు చేయాలన్నారు. ప్రధానంగా వసతి గృహాల్లో విద్యాభ్యాసం చేసే 10 నుంచి 19 సంవత్సరాల బాలికలకు స్క్రీనింగ్ టెస్ట్ చేయాలన్నారు. 104, 108 అంబులెన్స్ సేవలపై పర్యవేక్షించాలని మెడికల్ ఆఫీసర్‌లును కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో వైద్య సిబ్బంది ముఖ ఆధారిత హాజరు 90శాతం వేశారన్నారు. వైద్యులు, సిబ్బంది సమయపాలన పాటించి ముఖా ఆధారిత హాజరును పెంచాలన్నారు. ఈ సమీక్షలో డిఎంహెచ్‌వో డా.కొండయ్య, డిప్యూటి డిఎంహెచ్‌వోలు, వైద్యాధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# లారీ ఢీకొని స్కూటరిస్టుకు తీవ్రగాయాలు

రామాపురం, ఫిబ్రవరి04 ప్రభాతవార్త



కర్నూలు చిత్తూరు 40వ జాతీయ రహదారిలోని రామాపురం మండలం, గువ్వల చెరువు ఘాట్‌రోడ్డులోని రెండవ మలుపు వద్ద శనివారం జరిగిన రోడు ప్రమాదంలో పెన్నా సిమెం ట్ లారి స్కూటర్‌ను ఢీకొని స్కూటరిస్టు జనార్ద న్‌రెడ్డి అనే వ్యక్తికి తీవ్రగాయాలయినట్లు ఎస్ఐ కొండారెడ్డి తెలిపారు. పోలీస్‌లు కథనం మేరకు రామాపురం మండలం కల్పనాయునిచెరువు పం చాయతీ ముగిరెడ్డిగారిపల్లికు చెందిన జనార్దన్ రెడ్డి ఇంటికి దగ్గర నుంచి కడపకు స్కూటర్‌లో వెళ్తుండగా గువ్వలచెరువు ఘాట్ రోడ్డు లోని రెండవ మలుపు వద్దకు వెళ్లగానే వెనుకవైపు నుంచి కడప వైపు వెళ్త న్న ఏపి24ఎ2770 నంబర్‌గల పెన్నా సిమెంట్ లారీ ఢీకొంది. సంఘటనా స్థలా నికి పోలీస్‌లు చేరుకుని గాయపడిన వ్యక్తిని చికిత్స కోసం కడప రిమ్స్‌కు 108 వాహనంలో తరలించారు. ఈమేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ

# మతిస్థిమితం లేని వృద్ధురాలికి పింఛను

చిట్వేలి, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త



చిట్వేలి గ్రామంలో మతిస్థిమితం లేని అమర లక్ష్మీనరసమ్మ అనే వృద్ధురాలికి చిట్వేలి గ్రామ పంచాయతి సెక్రటరి పాణ్యం రమణయ్య, వాలంటరీ పవన్ కుమార్‌రెడ్డితో కలిసి శనివారం 2750 పింఛను ఆమెకు అందించారు. అధికారి రమణయ్య మాట్లాడుతూ చిట్వేలి మండల పరిధిలోని నాగవరం గ్రామా నికి చెందిన ఈమె వైశ్యుల కుటుంబంలో ఒకప్పుడు బాగా బ్రతకారని ఇంటిలో జరిగిన కొన్ని ఇబ్బందులతో మతిస్థిమితం కోల్పోయి చిట్వేలి గ్రామ పరిసరాల్లో ఉంటూ భిక్షాటన చేస్తూ ఉందని అన్నారు. ఇలాంటి వారి దగ్గర నుంచి కూడా కొందరు ఆకతాయిలు దొంగతనం చేయడం చాలా హీనమైన చర్య అని అన్నారు. ఎవరన్నది తెలిస్తే అలాంటి వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకునేలా చూస్తామని ఇకపై ఆ పింఛను మొత్తాన్ని ఏదైనా హోటల్ వారికిచ్చి ఆమెకు భోజన సదుపాయం కల్పించేవిధంగా ఏర్పాట్లు చేస్తామని రమణయ్య తెలిపారు.

# ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

**- ఎమ్మెల్యే కొరముట్ల**



ఓబులవారిపల్లె, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త:

రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి పెద్దపీట వేయడంతో పాటు అనేక సంక్షేమ పథకాలను ప్రజలకు అందేలా చేస్తోందని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు అన్నారు. శనివారం ఓబులవారిపల్లె మండలం జీవీపురం పంచాయతీలో హరిజనవాడలో రూ.5లక్షలతో నూతనంగా నిర్మించిన సీసీ రోడ్లను ప్రారంభించారు. అనంతరం నూతనపల్లె, జీవీపురం, ఎస్టీ కాలనీ, బీసీ కాలనీలలో పర్యటించి ప్రజా సమస్యలు తెలుసుకొని వెంటనే సంబంధిత అధికారులకు ఫోన్ ద్వారా సమస్యలు పరిష్కరించాలని తెలిపారు. నూతనపల్లె గ్రామంలో పలువురు నాయకులు ఆయనకు బ్రహ్మరథం పట్టి పూలమాలలతో స్వాగతం పలికారు. ఎక్కడ చూసినా రోడ్ల సమస్యలు ఉన్నాయని ప్రజలు రోడ్లు వేయించి ఇబ్బందులు పరిష్కరించాలని ఆయనను కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ చీర్ల నాగమ్మ, ఏపీ టూరిజం డైరెక్టర్ సాయికిశోర్‌రెడ్డి, సుదాకర్ రాజు, స్థానిక నాయకులు శంకర్‌రెడ్డి, నారాయణరెడ్డి చెంగల్‌రెడ్డి, నరసింహులు, రమేష్‌రెడ్డి, తహసీల్దార్ పీర్‌మున్నీ, ఎంపీడీవో విజయారావు, మాజీ ఎంపీపీ రామకృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

# నందలూరు ఎస్ఐ బదిలీ

నందలూరు, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త



నందలూరు మండలంలో సబ్‌ఇన్‌స్పెక్టర్‌గా పనిచేస్తున్న మైనుద్దీన్ ప్రొద్దుటూరు వన్‌టౌన్ పోలీసుస్టేషన్‌కు బదిలీ అయినట్లు తెలిపారు. నందలూరు పోలీసుస్టేషన్‌లో సంవత్సం పాటు పనిచేసినందుకు తనకు మండల ప్రజలు, నాయకులు ఎంతో సహాయ సహకారాలు అందించారని ఆయన తెలిపారు. తాను ఎక్కడ పనిచేసినా నందలూరును మరచిపోనని, అందరితో మంచి అనుబంధం ఏర్పడిందని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.

# విద్యార్థినులకు వైద్య పరీక్షలు



నందలూరు, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త

నందలూరు మండలంలోని మహాత్మాజ్యోతిబాపూలే వెనుకబడిన తరగతుల సంక్షేమ గురుకుల పాఠశాల నందు నందలూరు మండల ప్రభుత్వ వైద్యాధికారులు వైద్యశిబిరంను ప్రిన్సిపల్ మౌనిక అభ్యర్థన మేరకు నిర్వహించడం జరిగిందని తెలిపారు. జ్వరపీడితుల సంఖ్య పెరుగుతుండడంతో అప్రమత్తమమైన ప్రిన్సిపల్ వైద్యాధికారులను పిలిపించి బాలికల వసతిగృహం నందు డాక్టర్ సృజన, డాక్టర్ చంద్రశేఖర్‌రెడ్డి నేతృత్వంలో వైద్యబృందం విద్యార్థినులకు వైద్య పరీక్షలు చేసి వారి స్థితిగతులను ప్రిన్సిపల్‌కు వివరించారు. అలాగే వసతిగృహంలోని డార్మెటరి, తరగతి గదులు, వంటశాల, భోజనశాల ఆవరణంలో క్షుణ్ణంగా పరిశీలించి చెత్తను ఏరోజుకు ఆ రోజు పంచాయతి అధికారుల సహాయంతో తొలగించాలని ప్రిన్సిపల్‌కు డాక్టర్‌లు సూచనలు ఇచ్చారు. విద్యార్థినులకు ఆరోగ్య అవగాహన కార్యక్రమం, జ్వరబాధితులకు పలు వైద్యసహాయం, రక్త పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్‌హెచ్‌పి ఆరిఫ్, లక్ష్మయ్య, ఎఎన్ఎం అంజనమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ఆలయ మరమ్మత్తులకు రూ. 50 వేలు విరాళం

మైదుకూరు, ఫిబ్రవరి 4

ప్రభాతవార్త



మైదుకూరు మండలంలోని శివపురం గ్రామంలొ నూతనంగా ప్రారంభించిన శివాలయం మరమ్మత్తులకు మైదుకూరు మునిసిపల్ చైర్మన్ మాచనూరు చంద్ర రూ '50వేలు విరాళం అందచేశారు.ఇందుకు గాను ఆలయ నిర్వాహకులు వారికి ప్రత్యేక పూజలు చేయించి పూలమాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో అన్నలూరు సర్పంచ్ మాచిరెడ్డి శ్రీనివాసులరెడ్డి.అట్లూరు సుబ్బారెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# శ్రీనివాసునికి వైభవంగా విశేష పూజలు



ప్రత్యేక అలంకారంలో స్వామివారు, స్వామివారికి పూజా సామాగ్రి అందజేస్తున్న దృశ్యం.

బద్వేలు అర్బన్, ఫిబ్రవరి 04 ప్రభాతవార్త :

మాఘ మాసం పురస్కరించుకొని శనివారం పట్టణంలోని పలు వైష్ణవ ఆలయాలలో తెల్లవారుజాము నుండే వేంకటేశ్వర స్వామివారికి వివిధ రకాల ప్రత్యేక పూజలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. సిద్దవటం రోడ్‌లో వెలసిన శ్రీ మహాలక్ష్మీ గోదాదేవి సహిత శ్రీ వేంకటేశ్వర స్వామి మరియు అభయాంజనేయ స్వామి దేవాలయంలో ఆలయ పూజారి వీరేశాచార్యులు ఆధ్వర్యంలో స్వామివారికి పంచామృతాభిషేకం, కుంకుమార్చనతో పాటు పలు కార్యక్రమాలు నిర్వహించారు. ప్రత్యేక ఉభయదాతలుగా వల్లంకొండు శివ కుమార్, సతీమణి పుష్పలత, మాలేపాటి సునీల్ కుమార్, సతీమణి నవలత, మహారుషి అన్నప్ప, సతీమణి సింగరమ్మ కుటుంబ సభ్యులకు స్వామివారి సన్నిధిలో వివిధ రకాల ప్రత్యేక పూజలను వైభవంగా నిర్వహించడం జరిగింది. పలువురు భక్తులు స్వామివారికి కాయా కర్పూరం సమర్పించుకొని తమ మొక్కులను తీర్చుకున్నారు. అనంతరం పలువురు భక్తులకు ఆలయ కమిటీ సభ్యులు ప్రత్యేక తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ మేనేజర్ మాడపూరు రమణ మరియు పలువురు భక్తులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ కూలీలందరికీ వంద రోజులు పనులు చూపించాలి

**- డ్వామా పీడీ యదుభూషన్‌రెడ్డి**



సిద్దవటం, ఫిబ్రవరి 4, ప్రభాతవార్త:

ఉపాధి హామీ పథకం కింద పనులు చేసే కూలీలను వంద రోజులు పనులను చూపించాలని డ్వామా ప్రాజెక్టు డైరెక్టర్ యదుభూషణ్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రమైన సిద్దవటంలోని బీసీ బాలుర వసతి గృహం ఆవరణలో శనివారం మహాత్మ గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం 16వ సామాజిక తనిఖీ ప్రజావేదిక కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ప్రాజెక్టు డైరెక్టర్ మాట్లాడుతూ ఉపాధి కూలీల పేమెంట్ విషయంలో కంప్యూటర్ ఆపరేటర్లు సక్రమంగా నమోదు ఏయాలన్నారు. ఏదైనా పొరపాట్లు చేస్తే సిద్దవటం మండలమే కాదు జిల్లా కూడా ప్రోగ్రెస్‌లో వెనకబడుతుందన్నారు. అడిషనల్ ప్రాజెక్టు డైరెక్టర్ శివప్రసాద్ మాట్లాడుతూ సిద్దవటం మండలంలో 16వ విడత సామాజిక తనిఖీ కార్యక్రమం జరిగిందన్నారు. 2021-22 సంవత్సరంలో ఉపాధి హామీ పథకం పనులతో సహా పంచాయతీరాజ్ పనులకు సంబంధించి ఉపాధి హామీ పనులు దాదాపు రూ.7కోట్లు ఖర్చు చేశామన్నారు. 17 సంవత్సరాల కిందట ఈ ఉపాధి హామీ పథకం మొదలైందని చాలా వరకు తప్పులు లేకుండా జాగ్రత్తగా సిబ్బంది పని చేయడం జరిగిందన్నారు. అయినప్పటికీ రోడ్డు వెడల్పులో భాగంగా మొక్కలు ఏవైతే ఉన్నాయో వాటిని తీసివేయడం జరిగిందన్నారు. మరికొన్ని చోట్ల అర్టికల్చర్ కింద కొందరు రైతులు కొన్ని రకాల కారనాల వల్ల మామిడి మొక్కలు నాటుకోకపోవడం మరికొందరు మామిడి మొక్కలు నాటుకున్న అవి చనిపోవడం జరిగిందన్నారు. వారికి తిరిగి మొక్కలను నాటుకునేలా క్షేత్రస్థాయిలో సిబ్బంది ప్రోత్సహించాలన్నారు. ఉపాధి హామీ పనుల్లో చిన్న చిన్న పొరపాట్లు మస్టర్‌లో పొరపాట్లు క్షేత్రస్థాయిలో కొలతల తేడాలు వచ్చాయని ఎక్కడా పనుల్లో కూడా పూర్తిస్థాయిలో పనులు చేయడం జరిగిందన్నారు.

# విద్యార్థికి ఆర్థిక సాయం..

ఓబులవారిపల్లె, ఫిబ్రవరి 4,

ప్రభాతవార్త:



ఓబులవారిపల్లె మండలంలోని ఏపీఎండీసీ మోడల్ స్కూల్‌లో 2వ తరగతి చదువుతున్న కార్తీక్‌కుమార్‌రెడ్డి నేపాల్ జరిగే నేషనల్ లెవెల్ స్కేటింగ్ పోటీలకు ఎంపికయ్యాడు. ఈ విద్యార్థి పోటీల్లో పాల్గొనేందుకు ఆర్థిక స్తోమత లేకపోవడంతో విషయం తెలుసుకున్న ముక్కా రూపానందరెడ్డి ఫౌండేషన్ సృష్టికర్త ముక్కా సాయి వికాస్‌రెడ్డి రూ.50వేలు ఆర్థిక సాయం చేసి నేనున్నానంటూ ఆయన భరోసా ఇచ్చారు. చదువుతో పాటు క్రీడలు కూడా విద్యార్థులకు ముఖ్యమని ఆర్థిక భారంతో ఇబ్బందులు పడకూడదని ఎలాంటి కష్టమున్నా తమను సంప్రదించాలని ఆయన కోరారు. ఇలాంటి కార్యక్రమాలు ముందుండి ప్రజాభివృద్ధికి, ప్రజలకు అండగా ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక వైసీపీ నాయకులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# సాహితీ సంస్కృతులకు గడప కడప : పసుపులేటి శంకర్

ఒంటిమిట్ట, పిబ్రవరి4 ప్రభాతవార్త:



సాహితి సంస్కృతులకు గడప కడప ఆని ఒంటిమిట్ట కోదండరామాలయం ఆందుకుఎత్తెన బావుటా ఆని పోతన సాహత్య ఫీఠం ఆద్యక్షుడు పసుపులేటి శంకర్ ఆన్నారు.శనివారం కోదండరామాలయంలో హైదరాబాద్ సాదన సాహితీ స్రవంతి వారి సంధ్య రచించిన పోతన చరిత్ర పుస్తకాన్ని పోతనసాహిత్య పీఠం కార్యదర్శి ముమ్మడి నారాయణరెడ్డి ఆవిష్కారించారు. ఆలాగేరిటైడ్ ప్రిన్సిపాల్ పద్యకవి మావిళ్ళలోకనాథం రచించిన కోదండరామ శతకాన్ని కవియిత్రి మొల్ల సాహిత్యపీఠం ఆద్యక్షులు గానుగపెంట హనుమంతరావు ఆవిష్కరి ంచారు.హనుమంతురావు మట్లాడుతూ కవియిత్రి మొల్ల రామాయణంరచించడంలోచాలా శ్రం పడిందన్నారు.సంధ్య పోతనచరి త్ర వ్రాయడంస్త్రీ రచయితలకు మార్గదర్శలయ్యారన్నారు. పుట్టపత్తి సాహిత్యపీఠం కార్యదర్శి జింకా సుబ్రమణ్యం మాట్లాడుతూ కడప జిల్లాలోని కవులను వారి రచనలను వివరించారు. ముమ్మడినారాయణరెడ్డి మాట్లాడుతూ యువకవులుముందుకు వచ్చి మరెన్నోరచనలు చేయలన్నరు.వీరారాఘవాచార్యులు మాట్లాడుతూ క్షేత్ర ప్రాశస్తము, రామనామ మహిమను వివరించారు. సంధ్య మాట్లాడుతూ పోతన బాగవత వేడుకలు తమ సంస్దద్వారా హైదరాబాద్‌లో కూడా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సతీష్ తదితరులు పాల్గోన్నారు.

# నారా లోకేష్ యువగళం పాదయాత్రలో రమేష్‌కుమార్‌రెడ్డి

లక్కిరెడ్డిపల్లె, ఫిబ్రవరి 4,

ప్రభాతవార్త:



చిత్తూరు జిల్లాలో కుప్పం నియోజకవర్గంలో నుంచి చేపట్టిన పాదయాత్ర శనివారం 9వ రోజు పూతలపట్టు నియోజకవర్గం తవనంపల్లెలో జరిగింది. రాయచోటి టీడీపీ ఇన్‌ఛార్జి రమేష్‌కుమార్‌రెడ్డి లోకేష్ పాదయాత్రలో శనివారం పాల్గొని ఆయనకు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా రమేష్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ నారా లోకేష్ యువ గళం ఎంతో గొప్పగా జరుగుతోందని అడుగడుగునా జనం నీరాజనాలు పలుకుతున్నారన్నారు. 2024లో తెదేపా అధికారంలోకి వస్తుందని ప్రజల సమస్యలు తీరుతాయన్నారు. వైసీపీకి నూకలు చెల్లాయన్నారు.

# బటన్ నొక్కడం.... డప్పు కొట్టుకోవడం తప్ప వైసిపి ప్రభుత్వం రాష్ట్రానికి చేసిందేమిటి..?

**జిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రమేష్‌నాయుడు**

రాయచోటి టౌన్, ఫిబ్రవరి04

ప్రభాతవార్త



రాష్ట్ర ప్రభుత్వం అన్ని రంగాలలో విఫలం అయిందని జిబేపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పోతుగుంట రమేష్‌నాయుడు అన్నారు. స్థానిక బిజేపి కార్యాలయంలో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆర్థికంగా దివాలా తీసిందన్నారు. గడిచిన మూడు నెలల నుంచి ఉద్యోగులకు సక్రమంగా జీతాలు చెల్లించలేని పరిస్థితులలో ఈ ప్రభుత్వం ఉందని అంతేకాకుండా విశ్రాంత ఉద్యోగులు ఎప్పుడు పెన్షన్ డబ్బులు వస్తాయో అని ఎదురుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని వారు పేర్కొన్నారు. ఈ ప్రభుత్వాన్ని నమ్ముకుని చిన్న చిన్న కాంట్రాక్ట్ పనులు చేసిన వారి పరిస్థితి దారుణంగా ఉందని అప్పులు చేసి పనులు చేసినప్పటికి బిల్లులు రాకపోవడంతో వారు ఆత్మహత్య చేసుకునే పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. బటన్ నొక్కడం, డప్పుకొట్టుకోవడం తప్ప అభివృద్ధి ఏమి లేదని విమర్శించారు. రాబోయే ఎన్నికలలో వైసిపి ప్రభుత్వాన్ని సాగనంపడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజేపి జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాసయాదవ్, కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి జానం బాలాజి, పట్టణ ప్రధాన కార్యదర్శి జికె నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# ప్రయోగాత్మకంగా సంబేపల్లి హైస్కూల్ అమలు బోధనలో నూతన వరవడికి నాంది పలికిన డీఈవో



సంబేపల్లి.ఫిబ్రవరి04 ప్రభాతవార్త

విద్యార్థులకు మెరుగైన బోధన అందించుటకు సహకార బోధన పద్ధత చక్కగా తోడ్పదుతుందని జిల్లా విద్యాశాఖాధికారి ఎద్దుల రాఘవరెడ్డి అన్నారు. సంబేపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశలలో శనివారం మద్యాహ్నం సహకార బోధన పద్ధతిని ఆయన ప్రారంభించారు. ఈ సహకార బోదన విదానంలో రెండు పాఠశాలలను ఒకటిగా అనుసందానించడం జరుగుతుందన్నారు. ఆయా పాఠశాలల విద్యార్థులకు రెండు పాఠశాలల ఉపాద్యాయులు ఉమ్మడిగా బోధించడం ఈ సహకార బోధన యొక్క ప్రత్యేకత అని అన్నారు. ఉపాధ్యాయుడు తాను చక్కగా బోధించగలిగే అంశాలను వివిధ పాఠశాలలో బోధించడం వలన ఆ ఉపాద్యాయిని పాఠశాల విద్యార్థులే కాకుండా మరొక పాఠశాల విద్యార్థులు కూడా అతనితో ప్రయోజనం పొందగలుగుతారన్నారు. ఈ బోధన విధానం కొరకు మొట్టమొదట సంబేపల్లి మండలంలోని మోడల్ సూ క్కల్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల రెండింటిని అనుసందానం చేయడం జరిగిందన్నారు. సంబేపల్లిలో విజయవంతం అయిన తర్వాత అన్నమయ్య జిల్లా వ్యాప్తంగా అన్ని పాఠశాలలో అమలు జరుపుతామని తెలిపారు. సంబేపల్లిలోని జిల్లా పరిషత్‌ఉన్నత పాఠశాల మరియు మోడల్ సూ క్కల్ ఉపాద్యాయులును సమావేశపరిచి సహకార బోధనా పద్దతిలో మెరుగైన బోధన చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ దిలీప్‌కుమార్, ఇన్‌చార్జ్ ప్రధానోపాధ్యాయులు రెడ్డెయ్యరెడ్డి, జిల్లా సైన్స్ అధికార మార్లఓబుల్‌రెడ్డి, ఎమ్మార్పీ సిబ్బంది కిరణ్‌కుమార్‌రెడ్డి, రెడ్డెన్న, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో క్యాన్సర్ అవగాహన సదస్సు

రాజంపేట అర్బన్, ఫిబ్రవరి 4 ప్రభాతవార్త

స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రపంచ క్యాన్సర్ అవగాహన దినోత్సవ కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ప్రిన్సిపల్ డాక్టర్ పురుషోత్తం మాట్లాడుతూ క్యాన్సర్ వ్యాధి పట్ల విద్యార్థులకు కనీస అవగాహన ఉండాలన్నారు. ఎన్ఎస్ఎస్ అధికారి ఎల్.రాజామోహన్‌రెడ్డి మాట్లాడుతూ క్యాన్సర్‌వ్యాధి గురించి తెలియజేశారు. జువాలజి అధ్యాపకులు డాక్టర్ చంద్రమోహన్ మాట్లాడుతూ దూమపానం, మద్యపానం వల్ల క్యాన్సర్ వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు భాస్కర్‌రావు, ఎన్ఎస్ఎస్ విద్యార్థులు పాల్గొన్నారు.




# వచ్చేవారంలోగా ఇళ్ల నిర్మాణంలో పురోగతి కనిపించాలి

**-స్టేజ్ అప్డేషన్ మీద ప్రత్యేక దృష్టి పెట్టండి -పురోగతి కనిపించకపోతే చర్యలు తప్పవు**



రాయచోటి.ఫిబ్రవరి04 ప్రభాతవార్త

రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశబెట్టిన నవరత్నాలు, పేదలందరికి ఇళ్ల పథకంలో భాగంగా నారాయణరెడ్డిగారిపల్లి జగనన్న కాలనీలో లేఅవుట్‌లో వచ్చే వారంలోగా ఇళ్ల నిర్మాణంలో పురోగతి కనిపించాలని అధికారులను జిల్లా కలెక్టర్ గిరీషా పిఎస్ ఆదేశించారు. ముందుగా నారాయణరెడ్డిగారిపల్లి జగనన్న కాలనీ లేఅవుట్ లో ఎన్ని బస్తాల సిమెంట్ నిల్వ ఉంది, ఇంటికి కావాల్సిన ఇతర సామాగ్రి వంటి వివరాలను కలెక్టర్ హౌసింగ్ పిడిని అడిగి తెలుసుకున్నారు. నారాయణరెడ్డిపల్లి జగనన్న లేఅవుట్‌లో 6420 ఇళ్ల నిర్మాణంలో బిబిఎల్‌దశలో 1822 ఇళ్లు, బిఎల్ 3185, ఆర్ఎల్ 281, ఆర్‌సి 232, ఇంకా మిగిలిన దశలో ఉన్న ఇళ్ల నిర్మాణాలను త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. కొన్ని ప్రాంతాలలో నీళ్ల రావటం లేదని లబ్దిదారులు కలెక్టర్ దృష్టికి తీసుకురాగా, ఇళ్ల నిర్మాణానికి నీటి సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమీషనర్ ను కలెక్టర్ ఆదేశించారు. ఆర్ఎల్ స్టేజీలో ఉన్న ఇండ్లన్నీ త్వరగా పూర్తి చేయాలన్నారు. అలాగే సెంట్రింగ్ చేసే మేస్త్రీలకు 5లక్షల నుంచి పది లక్షల వరకు రుణం ఇప్పించాలని ఎల్డీఎంను కలెక్టర్ ఫోన్‌లో ఆదేశించారు. నారాయణరెడ్డిపల్లి జగనన్న కాలనీ లేఅవుట్‌లో పాఠశాల, హాస్పిటల్ ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేసి పంపాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట మున్సిపల్ కమీషనర్ రాంబాబు, హౌసింగ్ పిడి శివయ్య, ఏపీఎస్పిడిసిఎల్ ఎస్ఈ చంద్రశేఖర్‌రెడ్డి, ఇతర శాఖల అధికారులు, ఇంజనీరింగ్ అసిస్టెంట్‌లు తదితరులు పాల్గొన్నారు.